మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

సేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

గురువారం 2 మే 2024 పేజీలు 8

# మహబూబ్‌నగర్ పైనే ఆ మూడు పార్టీల ఫోకస్

- పోరులో హేమా హేమీలు
- ఇప్పటికే రాజకీయ ఉద్దండుల ప్రచారం - త్రిముఖ పోటీలో నెగ్గెది ఎవరో?

**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** కాంగ్రెస్, బిజెపి. బిఆర్‌యస్ పార్టీలకు పార్లమెంట్ ఎన్నికలు అగ్నిపరీక్షగా మారాయి. రాష్ట్రంలోని అన్ని స్థానాలలో తలపడుతున్న ఆ మూడు పార్టీలు మహబూబ్‌నగర్ పార్లమెంట్ స్థానంపైనే ప్రత్యేక ఫోకస్ పెట్టారు. కరువు జిల్లాగా పేరుగాంచిన పామూరు నుండి పోటీచేసి గెలుస్తే కేంద్రంలో అధికారం చేపట్టవచ్చు అనే బిజెపి సెంటిమెంట్‌తో ఆ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం సర్వ శక్తులు ఒడ్డుతుంది. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన టిఆర్‌యస్ తమ హయాంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలే గెలిపిస్తాయని టిఆర్‌యస్ నాయకులు ఆశలు పెట్టుకున్నారు. మరో ప్రక్క కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలో ఉన్నాందున ఈ ఐదేళ్ళ కాలంలో పట్టణాలు, ఊళ్ళు బాగు చేసుకుందామని ఎన్నికల కోడ్ తర్వాత ఆరు గ్యారెంటీలు అమలులోకి వస్తాయని భరోసా కల్పిస్తుంది. అయితే మహబూబ్‌నగర్ గత లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసిన ప్రధాన పార్టీల అభ్యర్థులే తిరిగి తెరపైకి వచ్చి బలబలాలు నిరూపించుకునేందుకు కృషి చేస్తున్నాయి. మహబూబ్‌నగర్ నుండి పోటీ చేస్తున్న వివిధ పార్టీల అభ్యర్థుల తరపున ఎన్నికల ప్రచారం కోసం అనేక మంది ఉద్దండులు ఇప్పటికే ప్రచారం చేశారు. కాంగ్రెస్ నుండి చల్లా వంశీచంద్‌రెడ్డి, బిజెపి నుండి డికె అరుణ, టిఆర్‌యస్ నుండి మన్నె శ్రీనివాస్ రెడ్డిలు పోటీపడుతుండగా పాలమూరులో త్రిముఖ పోటీ నెలకొంది. ఈ పోటీలో నెగ్గెది ఎవరు అనే విషయం అంతు బట్టక రాజకీయ పరిశీలకులు, విశ్లేషకులు ప్రజల ఓట్ల నాడీ తెలుసుకొనేందుకు నానా పాట్లు బడుతున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్ర జాతీయ స్థాయి నాయకులు మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలో రోడ్‌షోలు, కార్నర్ మీటింగ్‌లు, బహిరంగ సభల్లో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తరపున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అనేక సార్లు పర్యటించి ప్రచారం నిర్వహించారు. ఈ సారి కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మహబూబ్‌నగర్ జిల్లాను అన్ని రకాల అభివృద్ధి చేసుకుం దామని కాంగ్రెస్ అభ్యర్థి చల్లా ప్రచారంలో భాగంగా హామీ ఇస్తున్నారు. బిజెపి నుండి డికె అరుణ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటు మరోసారి కేంద్రంలో మోడీ సర్కార్ రావడం ఖాయం అని మహబూబ్‌నగర్ రూపు రేఖలు మారాలంటే తనకు ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నారు. బిజెపి తరుపున కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తాజాగా ప్రధాన మంత్రి నరేంద్రమోడీ నారాయణపేటలో జరిగే బిజెపి భహిరంగ సభలో పాల్గొనేందుకు ఏర్పాట్లు జరుగతున్నాయి. టిఆర్‌యస్ తరపున పక్కా లోకల్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి విస్తృతంగా మిగతా 2లో

# రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో బ్యాలెట్ యూనిట్ల సేకరణ

- కలెక్టర్ బి.యం సంతోష్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి అదనంగా అవసరమైన బ్యాలెట్ యూనిట్లను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సేకరించడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బి.యం సంతోష్ తెలిపారు. బుధవారం జిల్లా కల్లెక్టర్ కార్యాలయ ఆవరణలోని గల పాత ఈవీఎం గోడౌన్ నుండి అవసరమైన బ్యాలెట్ యూనిట్లను ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వివిధ రాజకీయ పార్టి ప్రతినిధుల సమక్షంలో తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు అదనంగా అవసరమైన (896) బ్యాలెట్ యూనిట్లు తీసుకొని మొదటి విడత చెకింగ్ ప్రక్రియ 06 మంది ఈసీఐఎల్ ఇంజనీర్ల బృందం ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు అపూర్వ చౌహాన్, మునిని వెంకటేశ్వర్లు, ఆర్డిఓ రామ్ చందర్, తహసిల్దార్లు వెంకటేశ్వర్లు, మంజుల, ఎలక్షన్ విభాగం పర్యవేక్షకుడు నరేష్, ఎన్నికల సిబంది, వివిధ రాజకీయ పార్టి ప్రతినిధుల తదితరులు పాల్గొన్నారు. పోస్టల్‌బ్యాలెట్ వినియోగం కొరకు కలెక్టర్ కార్యాలయంలో ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాట్లు పార్లమెంటు ఎన్నికల విధి నిర్వహణలో పాల్గొనే ప్రభుత్వ ఉద్యోగులకు ఈనెల 3,4 మరియు 5వ తేదీలలో మూడు రోజుల పాటు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించు కొనేందుకు ఓటింగ్ ఫెసిలిటేషన్ సెంటర్ ను కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బి. యం. సంతోష్ తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులందరూ 79 - గద్వాల అసెంబ్లీ సెగ్మెంట్ వారికి కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో, అలాగే 80 - అలంపూర్ (ఎస్. సి.) అసెంబ్లీ సెగ్మెంట్ వారికి కలెక్టర్ కార్యాలయంలోని %+%-45 జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ అర్హత గల వారందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

# రికౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు దరఖాస్తులకు అవకాశం : డిఇఓ గోవిందరాజులు

**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** పదో తరగతి ఫలితాలపై సందేహాలను నివృత్తి చేసేందుకు రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని డీఈఓ గోవిందరాజులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రీకౌంటింగ్ కోసం విద్యార్థులు రూ.500 ఫీజు చెల్లించాలి. రీవెరిఫికేషన్, డూప్లికేట్ ప్రశ్నపత్రాల కోసం, ఒక సబ్జెక్టుకు రూ.1000 చెల్లించాలి. నిర్ణీత రుసుమును నేటి నుంచి మే 15లోగా చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. ఇక విద్యార్థులు హాల్ టిక్కెట్లతో పాటు సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయుల సంతకంతో కూడిన దరఖాస్తు ఫారాన్ని డీఈవో కార్యాలయానికి పంపాలన్నారు. వీటిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌంటర్ లో మాత్రమే ఇవ్వాల్సి ఉంటుందని, కొరియర్, పోస్ట్ దరఖాస్తులను స్వీకరించబోమని ఆయన తెలిపారు. ఈ దిగువ చూపిన హెడ్ ఆఫ్ అకౌంట్ ద్వారా పరీక్ష రుసుము చెల్లించుటకు గాను కోరనైనది. హెడ్ అఫ్ అకౌంట్ : 0202- ఎడ్యుకేషన్, స్పోర్ట్స్, ఆర్ట్స్ అండ్ కల్చర్ 01- జనరల్ ఎడ్యుకేషన్ 102- సెకండరీ ఎడ్యుకేషన్ 06 డైరెక్టర్, గవర్నమెంట్ ఎక్సమినేషన్స్ . 800 యూసర్ చార్జెస్ %ణణా జూణజు%:25000303001 ఆయా సబ్జెక్టుల సంబంధించిన రుసుము అకౌంట్లకు డిడి రూపంలో చెల్లించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు.

# కాంపౌండ్ పనులను వెంటనే ఆపేయండి

- మున్సిపల్ అనుమతులు ఉంటే చూయించండి
- అనుమతులు పొందిన తర్వాతనే పనులు మొదలు పెట్టాలి - మున్సిపల్ కమిషనర్ సరస్వతి



**అల్లంపూర్ మేజర్‌న్యూస్:** అల్లంపూర్ మున్సిపాలిటీ పరిధిలోని అక్బర్పేట కాలనీ నందు ఉన్న ఓ మసీదు కు సంబంధించిన కాంపౌండ్ పనులను వెంటనే ఆపాలని అక్బర్ పేట కాలానికి చెందిన మహిళలు పురుషులు పెద్ద ఎత్తున బుధవారం రోజు అల్లంపూర్ మున్సిపాలిటీ కార్యాలయం దగ్గర పెద్ద ఎత్తున గుమి కూడారు. గత నెల రోజుల నుండి మున్సిపల్ అధికారులకు కాంపౌండ్ పనులను ఆపాలని వినతి పత్రం ఇచ్చిన అధికారులు ఎవరు స్పందించలేదని ఆ కాలానికి చెందిన మహిళలు పురుషులు పెద్ద ఎత్తున మున్సిపల్ అధికారులపై మండిపడ్డారు. వెంటనే అలంపూర్ మున్సిపల్ కమిషనర్ సరస్వతి మసీదు దగ్గర జరుగుతున్న పనులను పరిశీలించారు. మసీద్ దగ్గర జరుగుతున్న కాంపౌండ్ పనులకు సంబంధించిన పత్రాలను మున్సిపల్ అనుమతులను చూయించాలని ముస్లిం మత పెద్దలకు అడిగారు. ఇలాంటి అనుమతి పత్రాలు మసీదు పెద్దలు చూపించలేకపోవడంతో వెంటనే కాంపౌండ్ పనులను ఆపివేయాలని కమిషనర్ వారికి సూచించారు. అనుమతులు లేకుండా ఎలా పనులు కొనసాగిస్తారని చట్ట విరుద్ధమైన పనులు చేయకూడదని కాంపౌండ్ కడుతున్న స్థలానికి ఏమైనా మసీదుకు సంబంధించిన స్థలము అయి ఉంటే వాటికి సంబంధించిన పత్రాలను కార్యాలయంలో అందజేయాలని మసీద్ మత పెద్దలకు కమిషనర్ తెలిపారు. కాంపౌండ్ కు సంబంధించిన పత్రాలను సమర్పించిన తర్వాతనే వాటి అనుమతి పొందిన తర్వాత వాటిని క్షుణ్ణంగా పరిశీలించి అనుమతులు తీసుకున్న తర్వాతనే కాంపోటుకు సంబంధించిన పనులు ప్రారంభించాలని అంతవరకూ ఎలాంటి పనులు చేయకూడదని కమిషనర్ మసీదు పెద్దలకు తెలిపారు. ఎవరైనా మున్సిపల్ అధికారులు అనుమతులు లేకుండా పనులు చేసినట్లయితే చట్టరీత్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని కమిషనర్ అన్నారు. అల్లంపూర్ ఎస్సై నాగరాజు మున్సిపల్ కార్యాలయం మిగతా 2లో

# గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** జూన్ 9వ తేదీన నిర్వహించే గ్రూప్%-%1 ప్రిలిమినరీ పరీక్ష కోసం పరీక్ష కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలో టీఎస్ పీఎస్సీ గ్రూప్ 1 నిర్వహణ కోసం ఏర్పాటు చేయనున్న పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. మర్రికుంటలోని గిరిజన సంక్షేమ పాఠశాల, చాణక్య హై స్కూల్, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలను సందర్శించారు. గ్రూప్ 1 పరీక్ష నిర్వహించడం కోసం ఆయా పాఠశాలల్లో ఉన్న సౌకర్యాలపై అక్కడి అధికారులతో ఆరా తీశారు. సీసీ కెమెరాలు, కంప్యూటర్లు, ఫ్యాన్లు, విద్యుత్‌సరఫరా, తాగునీరు, మరుగుదొడ్లు వంటి అన్ని కనీస సౌకర్యాలపై ఉండాలని ఆదేశించారు. ఈ సందర్భంగా బాలుర ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న ఓపెన్ ఇంటర్ పరీక్షల నిర్వహణ తీరు, విద్యార్థుల హాజరు గురించి చీఫ్ సూపరింటెండెంట్ ను అడిగి తెలుసుకున్నారు. గిరిజన సంక్షేమ పాఠశాల ప్రిన్సిపల్ గోవర్ధన్, బాలికల పాఠశాల ప్రిన్సిపల్ ఉమాదేవి, చీఫ్ సూపరింటెండెంట్ నరేందర్ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## ఫోకస్

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. మన్నెకు మద్దతుగా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ మహబూబ్‌నగర్‌లో రోడ్‌షో నిర్వహించగా అనూహ్య స్పందన లభించింది. మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు తమ తమ నియోజకవర్గాల్లో ప్రచారంలో నిమగ్నమైయ్యారు. ఎవరికి వారే గెలుపు ధీమాలో ఉండడంతో మహబూబ్‌నగర్ నుండి కాబోయే ఎంపి ఎవరు అనే విషయంపై ఆసక్తి నెలకొంది. మూడు పార్టీలకు ప్రతిష్టాత్మకంగా నిలిచిన మహబూబ్‌నగర్‌లో హెూరాహెూరి ఎన్నికల ప్రచారంతో పాటు త్రిముఖపోటీల్లో నెగ్గెది ఎవరు అనే ఉత్కంటత నెలకొంది.

## కాంపౌండ్ పనులను వెంటనే ఆపేయండి

(మొదటిపేజీ తరువాయి)

దగ్గర గుమ్మి కూడిన అక్బర్ పేట కాలనీవాసులకు పలు సూచనలు సలహాలు చేశారు. ప్రస్తుతం ఈనెల 13వ తేదీ వరకు ఎన్నికలు కోడు అమలు ఉన్నందున 144 సెక్షన్ విధించడం జరిగిందని కార్యాలయాల దగ్గర ఎలాంటి గుంపులుగా ఎవరు ఉండకూడదని ఏదైనా సమస్య ఉంటే రాతపూర్వకంగా సంబంధిత అధికారికి అందజేయాలని ఎస్సై అక్బర్ పేట కాలనీవాసులకు సూచించారు. అక్బర్ పేట కాలనీలో ఓ మసీదులో జరుగుతున్న కాంపౌండ్ వాల్ విషయమై మున్సిపల్ కమిషనర్ సరస్వతిని వివరణ కోరగా మసీదుకు సంబంధించిన కాంపౌండ్ వాల్ కడుతున్నారని అట్టి కాంపౌండ్ వాల్ కు మున్సిపల్ కార్యాలయం నుండి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని వాటిని పరిశీలించడం జరిగిందని పనులు ఆపివేశామని తెలిపారు.

## ఓబిసిలంతా ఏకం కండి



**కృష్ణ మేజర్ న్యూస్ :** పాలమూరు అభివృద్ధికి ఆమడా దూరంలో ఉందని కేంద్రంలో అడుగుపెట్టిన ఎంపీ అభ్యర్థులంతా అభివృద్ధిని మరిచి ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేశారని మహబూబ్నగర్ ఇండిపెండెంట్ ఎంపీ అభ్యర్థి హనుమేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించి మాట్లాడారు. నేటి వరకు పార్లమెంట్ అభ్యర్థులుగా పోటీ చేసి గెలుపొందిన వారందరూ మహబూబ్నగర్ జిల్లాను పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. ఓబిసి వర్గానికి చెందిన వారందరు, స్వతంత్ర ఎంపీ అభ్యర్థి హనుమేష్ వజ్రం గుర్తుకు ఓటు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించి పార్లమెంట్కు పంపిస్తే పార్లమెంట్లో ఓబిసి రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టేందుకు కేంద్రంలో ఏ పార్టీ అధికారంలో వచ్చిన పార్లమెంట్లో బిల్లును సాదించే వరకు పోరాటం చేసి మహబూబ్నగర్ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఓబీసీలకు ప్రభుత్వ రంగంలో రిజర్వేషన్లు కల్పించి సహాయపడతన్ననారు. ఉన్నత చదువులు చదివిన నిరుద్యోగులకు ఉద్యోగాలు లేక విలవిలాడుతున్న పాలకులకు ఏమాత్రం పట్టదని అయన అన్నారు. ప్రజారాజ్యం కావాలంటే స్వాతంత్ర ఎంపి అభ్యర్థి నైనా హనుమేష్ , డైమండ్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపించాలని కోరారు.

## సైబర్ నేరాల పై ప్రతి ఒక్కరు అవగహన కలిగి ఉండాలి : సైబర్ క్రైమ్ డి.ఎస్పీ పి.సత్తయ్య.



**గద్వాల మేజర్ న్యూస్ :** బుధవారం జిల్లా ఎస్పీ రితిరాజ్, ఆదేశాల మేరకు సైబర్ జాగృతి దివాస్ సందర్భంగా డిస్ట్రిక్ట్ సైబర్ క్రైమ్ బ్యూరో అధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని బస్ స్టాండ్ ఆవరణలో ఉన్న ప్రయాణికులకు, విద్యార్థులకు సైబర్ నేరాలకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల పై సైబర్ సెక్యూరిటీ విభాగం డి.ఎస్పీ పి.సత్తయ్య, జిల్లా సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ రాజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా డి. ఎస్పీ మాట్లాడుతూ - కొత్త కొత్త సాంకేతిక పరిజ్ఞానం తో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైన వెంటనే స్పందించి 1930 కి సమాచారం అందించి NCRP portal (www.cybercrime.gov.inలో ఫిర్యాదు చేస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ వారు తక్షణమే స్పందిస్తారు. తద్వారా పోయిన డబ్బులు రికవరీ చేసుకునే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమం లో గద్వాల్ పట్టణ రెండవ ఎస్సై కొండూరు రాము, పోలీస్ సిబ్బంది రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అభిమన్యు రెడ్డినీ కలిసిన తుక్యాతాండా గిరిజనులు



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** బీఆరెస్ పార్టీ యువ నాయకులు చించోడ్ అభిమన్యు రెడ్డినీ తుక్యాతాండా గిరిజనులు హైదరాబాద్ లో తన నివాసంలో వడ్త్యావత్ రాంచందర్ అద్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి తుక్యాతాండ ఆంజనేయ స్వామి దేవాలయం నిర్మాణం కోసం అడిగిన వెంటనే తనకు తోచిన ఆర్థిక సహాయం 1,00,000 లక్ష రూపాయలు ఇస్తానని ఒప్పుకొన్నారని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో రాంచందర్ నాయక్, రాందాస్ నాయక్, శ్రీను, సంతోష్, రవీందర్, హీరు, రవి తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించిన జెడ్పి చైర్ పర్సన్ సరిత



**గద్వాల మేజర్‌న్యూస్:** గద్వాల పట్టణంలోని నోబుల్ హైస్కూల్ నందు అభ్యసించిన పదవ తరగతి విద్యార్థులు 2024 సంవత్సరం ఫలితాలలో విక్షిత 10/10,మనోజ్ఞ 10/10,గాయత్రి 9.7, జస్వంత్ 9.7, పవన్ కుమార్ 9.2, శృతిప్రియ 9.0, చెన్నమిరెడ్డి 9.0 పాయింట్లతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత క్యాంప్ కార్యాలయంలో అభినందించారు. అనంతరం సరిత మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాలు మొదటి మెట్టుగా భావించి, ఉన్నత చదువులో కూడా మంచి నైపుణ్యం ప్రదర్శించి తమ తల్లిదండ్రులకు,మన ప్రాంతానికి మంచి పేరు తీసుకొని రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, కరస్పడెంట్ శ్రీనివాస్ రెడ్డి, జయ, శ్రీదేవి, శామల, కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్వాల రాజశేఖరరెడ్డి, లత్తిపురం వెంకట్రామిరెడ్డి, నాగశంకర్, గోవింద్ తదితరులు ఉన్నారు.

# పేద ప్రజల అభ్యున్నతి కోసం పాటుపడతా

### - పాలమూరు లోక్ సభ ఎన్నికల్లో తనను ఆదరించి గెలిపించండి

### - విలేకరుల సమావేశంలో స్వతంత్ర అభ్యర్థి విజయ శ్రీనివాస్ - బాలనగర్‌లో సొంత మేనిఫెస్టో విడుదల



**బాలానగర్ మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని పేద ప్రజల అభ్యున్నతి కోసం వారి సంక్షేమం కోసమే తాను పార్లమెంట్ ఎన్నికల బరిలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నడం జరుగుతుందని, అలాగే బంజారా జాతికి జరుగుతున్న అన్యాయాన్ని, రిజర్వేషన్లపై ప్రభుత్వం చేస్తున్న కుట్రలపై పోరాటం చేస్తానని మహబూబ్నగర్ పార్లమెంటు నియోజకవర్గం లోక్ సభ స్థానానికి స్వతంత్ర అభ్యర్థి బాలానగర్ మండల సేవాలాల్ సేన విజయ శ్రీనివాస్ నాయక్ తెలిపారు. బుధవారం మేరకు మండల కేంద్రంలోని ఆమె స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సొంతంగా తయారుచేసిన గిరిజన మేనిఫెస్టోను విడుదల చేశారు. త్వరలోనే ఎస్సీ, బీసీ, ఓసీ మ్యానిఫెస్టోలను కూడా విడుదల చేస్తామని పేర్కొన్నారు. ప్రజలందరూ ఓటు వేసి భారీ మెజారిటితో గెలిపించాలని కోరారు. మహబూబ్నగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో సుమారు రెండు లక్షల పైగా బంజారా ఓటర్లు ఉన్నారని వారందరూ పార్టీలకతీతంగా తనకు ఓటు వేయాలని, ఎన్నికల గుర్తు అయిన కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. గత 70 సంవత్సరాల కాలంలో 16 సార్లు పార్లమెంటు ఎన్నికలు జరిగాయని, ప్రస్తుతం 17వ సారి పార్లమెంటుకి జరుగుతున్నాయని ఈ ఎన్నికలలో బంజారాల ముద్దుబిడ్డ అయినా విజయభాయి శ్రీనివాస్ నాయక్ ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. బంజారా తండాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు కోసం కృషి చేస్తానని, విద్య, వైద్య రంగాలు బంజారాలకు అందుబాటులో ఉంచుతానని పేర్కొన్నారు. అలాగే అటవీ ప్రాంతాలలో పోడు భూములకు శాశ్విత ప్రతిపాదికన పట్టా సర్టిఫికెట్లు ఇప్పించేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తానన్నారు. బంజారా విద్యార్థుల కోసం ప్రత్యేక గురుకులాలు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో విజయ శ్రీనివాస్ మద్దతుదారులు, కార్యకర్తలు, నాయకులు తదితరులు ఉన్నారు.

## ఆగస్టు 15 లోపల రుణమాఫీ చేస్తాం : ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి



**కోయిలకొండ మేజర్ న్యూస్:** తెలంగాణ ముఖ్యమంత్రి ఆగస్టు 15 లోపల రైతుల కు రుణమాఫీ చేయడం జరుగుతుందని నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలో ఉన్న దమాయపల్లి , గార్లపాడ్ , పోత న్ పల్లి ,చంద్ర పల్లి పలు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్ల వంశీ చందర్ రెడ్డి ని ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించాలని ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని ఆమె తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కుంభం శివకుమార్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై విద్యాసాగర్ గౌడ్, నాయకులు రామస్వామి, రాము నాయక్, రవి నాయక్ గద్దె గూడెం నవీన్ కుమార్,రవి యాదవ్ ,వెంకటేష్ , శివ తదితరులు పాల్గొన్నారు.

## చెమట చుక్క చిందించే శ్రామికుల తరపున సిరా చుక్క నిలవాలి : పబ్లిక్ ప్రాసిక్యూటర్ బెక్కం జనార్ధన్



**పాలమూరు మేజర్ న్యూస్ :** కార్మికులు తమ శ్రమ ద్వారా సమాజానికి అవసరమైన ఉత్పత్తులను సృష్టిస్తారని, శ్రామికుల తరపున సిరా చుక్క నిలబడాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ డెక్కన్ జనార్ధన్ అన్నారు. తెలంగాణ సాహితీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక వాగ్దేవి జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన శ్రీ శ్రీ జయంతి, మేడే సందర్భంగా ఏర్పాటుచేసిన కవి సమ్మేళనంలో ఆయన ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగించారు. కార్మికులు పనిచేయకపోతే ఉత్పత్తి నిలిచిపోతుందన్నారు. పాలకులు కార్మికులకు కనీస వేతనాలు అందించి గౌరవం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. కార్మికుల బలిదానం సుదీర్ఘ పోరాటంతో సాధించుకున్న చట్టాలను ప్రభుత్వం అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. స్వాతంత్రం కంటే ముందు వచ్చిన చట్టాలు నిర్వీర్యం చేయడం సరైంది కాదన్నారు. అంబానీ,ఆదాని లాంటి పెట్టుబడిదారులకు అనుకూలంగా రాజ్యాంగాన్ని మార్చే విధానాలు తీసుకురావడం సిగ్గుచేటు అన్నారు. పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గిస్తే శ్రామిక వర్గం పేదలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. మే డే స్ఫూర్తితో కవులు, కళాకారులు, తమ కలం,గళాలను శ్రామికుల తరపున వినిపించాలని సూచించారు. తెలంగాణ సాహితి కోశాధికారి శివశంకర అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అతిథులుగా ఆర్. రామ్ రెడ్డి, విజేత వెంకట్ రెడ్డి, వల్లభాపురం జనార్ధన, జగపతిరావు, ప్రమోద్ కుమార్ తోపాటు పలువురు కవులు పాల్గొని మేడే కవితలను వినిపించారు.

## సత్తాచాటిన విద్యార్థునులకు సన్మానం



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్ :** పదవ తరగతి ఫలితాలలో ప్రతిభ కనబరిచిన నవాబ్ పేట్ మండల కేంద్రానికి చెందిన శ్వేత మాధురి (9.7) నవాబుపేట్ మండల టాపర్ గా ఉత్తమ ప్రతిభ చాటింది.రెండవ స్థానంలో నిఖిత (9.3) గ్రేడ్ సాదించిన విద్యార్థినీలకు మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి విజయాలను భవిష్యత్తులో మరెన్నో సాధించాలని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, మీరు ఎంచుకున్న లక్ష్యాన్ని కష్టపడి సాధించి మిగతా వాళ్లకు స్ఫూర్తిగా నిలవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని అన్నారు. మండల కాంగ్రెస్ నాయకులు పోమాల లింగం కొల్లి నర్సింహులు బంక వెంకటయ్య చిర్ప సత్యనారాయణ నీలకంఠం దేవని ఆనంద్ రాము శంకర్ సత్యం పాల్గొన్నారు.

## ఎగిరిన ఏఐటీయూసీ మేడే ఎర్రజండాలు : ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బి ఆంజనేయులు

**గద్వాల మేజర్ న్యూస్ :** ఘనంగా 138వ ప్రపంచ కార్మిక దినోత్సవం చికాగో నగరాన చిందిన కార్మికుల రక్తం సాక్షిగా పోరాటాలు కొనసాగిస్తామని అల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ )జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు పేర్కొన్నారు. బుధవారం నాడు 138వ ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని జోగులాంబ గద్వాల జిల్లా వ్యాప్తంగా, గద్వాల, మాల్దాకల్, దరూరు, ఇటిక్యాల, ఎర్రవల్లి, అలంపూర్, మనోపాడు, అయిజ, ప్రాంతాల్లో ఏఐటీయూసీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జెండాలు ఎగరేసి ఘనంగా మేడే ని జరుపుకున్నారు. గద్వాల జిల్లా కేంద్రంలొ నల్లకుంట లారీ హమాలీ, జిల్లా హాస్పిటల్ వర్కర్స్ యూనియన్ , ట్రాన్స్పోర్ట్ హమాలీ కార్మిక సంఘాల అడ్డాలదగ్గర ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బి ఆంజనేయులు మేడే జెండాలను ఎగరవేయడం జరిగింది ఈ మేడే కార్యక్రమానికి కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు నాగర్ దొడ్డి వెంకట్రాములు,మరో గౌరవ అధ్యక్షులు మధుసూదన్ బాబు న్యాయవాది తదితరులు పాల్గొని మాట్లాడారు. మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు వెంకటస్వామి,ఏఐటీయూసీ నాయకులు ఆశన్న, కాశీం, ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి కృష్ణ,ఏ ఐ ఎస్ ఎఫ్ నాయకులు ప్రవీణ్, ఏఐటీయూసీ సహాయ కార్యదర్శి నారాయణ, పరమేశ్వరయ్యే,రాంనాథ్, బాషా, రాజు, వెంకట్రాములు, శ్రీధర్, నగేష్, అనుమేష్, మస్తాన్, వెంకటస్వామి హమాలీ కార్మికులు హాస్పిటల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఆటో బైక్ రిక్షా, ట్రాన్స్పోర్ట్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పదిలో మెరిసిన ముదిరాజ్ ఆణిముత్యం



**నారాయణపేటటౌన్ మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రం లోని 3వ వార్డ్ సింగర్ బేస్ వీధికి చెందిన చంద్రకళ రాము దంపతుల కుమార్తె జే.నందిని 10వ తరగతిలో 9.5 మార్కులు సాధించినందున ఆ వార్డ్ మాజీ కౌన్స్ లర్ కాకర్ల నారాయణమ్మ భీమాయ్య దంపతులు పూల మాల శాలువ తో ఘనంగా సత్కరించి మిఠాయిలను పంపిణి చేశారు అనంతరం కాకర్ల నారాయణమ్మ మాట్లాడుతు కృషి పట్టు దలతో చదివితే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చునని అదే తరహాలో పైచదువులను కూడా కష్టపడి చదివి ఇటు తల్లి దండ్రులకు జిల్లాకు గొప్ప పేరు తేవాలని అన్నారు ఈ కార్యక్రమంలో జనార్ధన్ పోలేమోని శివ జంగిటి మల్లేష్ నారాయణ రవి నర్సింహులు నాగప్ప పాల్గొన్నారు

## గుమ్మకుల గ్రామంలో కాంగ్రెస్ ప్రచార జోరు



**ధన్వాడ మేజర్ న్యూస్ :** నారా యణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికా రెడ్డి, మాజీ డిసిసి అధ్య క్షులు కుంభం శివ కుమార్ రెడ్డి, ఆదే శాల మేరకు గును ముక్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం చేశారు, పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా చల్లా వంశీచంద్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. బాలయ్య గౌడ్, తిమ్మయ్య, యమరెడ్డి, కృష్ణయ్య గౌడ్,గణేష్ గౌడ్,రఘు గౌడ్, ఆంజనేయులు గౌడ్, నాగరాజు గౌడ్, చంద్ర గౌడ్, జి .తిమ్మయ్య, శంకర్ గౌడ్, రవి కుమార్, బాలయ్య, క్రాంతి మోహన్, సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గజలేశ్వరి మాతను దర్శించుకున్న బిఆర్ఎస్ ముఖ్య నాయకులు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బాపన్ పల్లి గ్రామంలో వెలసిన శ్రీ గజలేశ్వరి మాత ను బుధవారం మధ్య హ్నాం బిఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు మాజీ శాసన సభ్యులు ఎస్. రాజేందర్ రెడ్డి పాలమూరు ఎంపి మన్నె శ్రీనివాస్ రెడ్డి మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ లు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు కిషన్ రావు భీమయ్య గౌడ్ గ్రామ మాజీ సర్పంచ్ తిప్పణ, లక్ష్మి నారాయణ సుభష్ పాల్గొన్నారు

## పోలిస్ తనిఖీల్లో పట్టుబడ్డ 390 చీరలు, 64,200 రూపాయల నగదు



**నారాయణపేటటౌన్ మేజర్‌న్యూస్:** పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున నారా యణపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని జలాల్ పూర్ బార్డర్ చెక్ పోస్ట్ వద్ద నారాయణపేట పోలీసు వారు అలాగే ఎస్.ఎస్.టీ టీమ్ కన్యాకుమారి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు నిర్వహించగా కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఇర్కళ్ పట్టణం వ్యాపారి శంకరప్ప వద్ద నుండి 390 చీరలు, 64,200/- రూపాయల నగదు స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఇట్టి వాటికి సదరు వ్యాపారి సరైన ఆధారాలు చూపించకపోవడంతో పంచినామాలతో వీటిని సీజ్ చేయడం జరిగింది అని వీటిని గ్రీవియస్ కమిటీకి అప్పజెప్పడం జరుగుతుందని ఇట్టి చీరల విలువ 1,68,500/- రూపాయలుగా ఉంటుందని పేట ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రజలు నగదు మద్యం, బంగారం, ఇతర విలువైన వస్తువులు రవాణా చేయరాదని ఒకవేళ చేస్తే వాటికి సంబంధించిన పత్రాలు కలిగి ఉండాలని సూచించారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### -గంజాయి, కల్తీ కల్లు మాదకద్రవ్యాల సమాచారం ఇచ్చిన వారి వివరాలు గొప్యంగా ఉంచుతాం -జిల్లా ఎస్పీ



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో అధ్వర్యంలో గంజాయి మరియు కల్తీ కల్లు వినియోగం వల్ల జరిగే అనర్థాలపై రూపొందిన వాల్ పోస్టర్‌ను జిల్లా పోలీస్ కార్యాలయం లో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ పోలీసు అధికారులతో కలిసి ఆవిష్కరించారు. రాష్ట్రంలో గంజాయితో పాటు కల్తీ కల్లు వినియోగం ద్వారా వ్యక్తులతో పాటు సమాజానికి జరిగే నష్టాన్ని తెలిపే విధంగా రూపొందించిన ఈ వాల్ పోస్టర్‌లో గంజాయి, కల్తీ కల్లు విక్రయాలకు పాల్పడితే ఫిర్యాదు చేయాల్సిన టోల్ ఫ్రీ నంబర్ 8712671111 గల ఈ అవగాహన పోస్టర్లను రూపొందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... మాదక ద్రవ్యాలను అరికట్టడం లో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలని, యువత గంజాయికి బానిసలుగా మారి తమ భవిష్యత్తు నాశనం చేసుకొంటుందని దాని వలన వారి జీవితాలు విచ్ఛిన్నం కావడంతో పాటు తల్లిదండ్రులు మానసిక క్షోభకు గురైతున్నారని తెలిపారు. యువత మత్తు పదార్థాలకు బానిసలై అనారోగ్యం పాలవుతూ బంగారు భవిష్యత్తును కోల్పోవడమే కాకుండా ఎన్నో చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలు చేస్తూ తమ చేతులారా భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని, దానికోసమే ముందుగానే మత్తు పదార్థాలు నిర్మూలించి యువతను మత్తు అనే మహమ్మారి నుండి కాపాడాలని కోరారు. గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రజలందరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గంజాయి, మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడేవారి సమాచారాన్ని ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గొప్యంగా వుంచబడుతాయని, గంజాయి రహిత జిల్లా కోసం అధికారులు, సిబ్బంది కృషి చేయాలనీ ఎస్పీ గారు సూచించారు. ఈ అవగాహన వాల్పోస్టర్లను పోలీసులు తమ తమ పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో అతికించి వాటిపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ లు ఎన్ లింగయ్య, మహేష్, ఎస్ బి సిఐ రామ్ లాల్, డిసిఆర్ బి ఎస్ఐ సునీత తదితరులు పాల్గొన్నారు

## ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ గెలుపు కోసం అందరం కలిసి కృషి చేయాలి



**రేవల్లి మేజర్ న్యూస్ :** చెన్నారం గ్రామంలో బుదవారం నాగర్ కర్నూలు యం.పి స్థానం నుంచి పోటీ చేస్తున్న ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ని బారి సంఖ్యలో ఓట్లువేసి అత్యధిక మెజార్టీ తోటి గెలిపించాలని కోరుతూ చెన్నారం గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు , ఎంపీపీ సేనాపతి,మాజీ సర్పంచ్ రమేష్,దొడ్ల రాములు ఆధ్వర్యంలో గ్రామంలో తిరుగుతూ ప్రజల వద్దకు,కూలీల వద్దకు వెళ్లి ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఉన్నతమైన చదువులు చదివి ఉన్నతమైన ఉద్యోగాల అనుభవించి ప్రజలకు సేవ చేయడానికి బిఆర్ఎస్ తరఫున ఎన్నికలలో నిలబడుతున్నాడు. అతనికి ఎలాంటి ఇతర వ్యాపకాలు లేవు అతన్ని మనం గెలిపిస్తే దేశ పార్లమెంట్ లోనే ఒక ప్రత్యేక గుర్తింపు పొంది ప్రశ్నించే గొంతుకగా ఉండి ఎక్కువ నిధులు తీసుకొచ్చి మన ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి కంకణ బద్ధులైతడని, ఈ ప్రాంత పిల్లల భవిష్యత్తు కోసం మరిన్ని విద్యాసంస్థలు తీసుకురావడానికి కృషి చేస్తాడని వారు అన్నారు. గతంలో రాష్ట్రంలో గురుకులాల కన్వీనర్ గా ఉండి గురుకులాలను దేశంలోనే ఒక ప్రత్యేక స్థానం వచ్చే విధంగా కృషి చేశారని వాటిలో చదువుకున్నటువంటి మన విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదిగారు ఉన్నత చదువులు చదివి ఈరోజు మంచి ఉద్యోగాల్లో కొనసాగుతున్నారు.అలాంటి భవిష్యత్తు తరాల కోసం కోసం ఈసారి ప్రతి ఒక్కరూ బిఆర్ఎస్ అభ్యర్థి అయిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ పార్టీ అధ్యక్షుడు ఎండి సత్తార్,బత్తుల మదిలేటి, పెద్ద రాములు చిన్న బీరయ్య, ఈశ్వరయ్య సాకలి నిరంజన్ బాలయ్య నాగిరెడ్డి, పాస్టర్ శీను, మదుగం సుధాకర్, కురుమయ్య, మల్లయ్య, శంకర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## రాహుల్ గాంధీ సభను విజయవంతం చేయండి

### - యూత్ కాంగ్రెస్ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు కొడిదల రాము



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఈనెల 5న ఎర్రవల్లి చౌరస్తాలో నిర్వహించబోయే రాహుల్ గాంధీ సభను విజయవంతం చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొడిదల రాము పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాము మాట్లాడుతూ కేంద్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం ఖాయమన్నారు, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు కోసం 5 ఏళ్ళు యూత్ కాంగ్రెస్ నాయకులు నిర్విరామంగా పోరాటం చేసామని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల కోసం బూత్ స్థాయి లో యువజన కాంగ్రెస్ కార్యాచరణ మొదలు పెట్టామని నాగర్ కర్నూల్ పార్లమెంట్ పై కాంగ్రెస్ జెండా ఎగరడం తథ్యమన్నారు, ఎర్రవల్లి సభ కు రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసిసి, మంత్రులు, రాష్ట్ర నాయకులు హాజరవుతారని, ప్రతి ఒక్క బూత్ స్థాయి యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు, ఈ సమావేశంలో నాగర్ కర్నూల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు వెల్టూరి రేణయ్య, నాని గౌడ్, కల్వకుర్తి తాలుకా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాపోతు అనిల్ గౌడ్, కల్వకుర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బీస బాలరాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు జావీద్ , మహేశ్ తదితరులు ఉన్నారు.

## చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్తు - విశ్రాంత పి.ఈ.టి, బి.గోపాలం



**మక్తల్, మేజర్ న్యూస్** నారాయణపేట జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆదేశాల మేరకు మక్తల్ మండలం కర్ని ఉన్నత పాఠశాలలో ఈనెల 1న ఖో ఖో వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని డి.వై.యస్.ఓ వెంకటేష్ శెట్టి, ఏకలవ్య స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు బి.గోపాలం ముఖ్య అతిథులుగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని ప్రారంభించినట్లు ఖో ఖో యన్.ఐ.యస్, పిఈటి బి.రూప బుధవారము విలేకరుల సమావేశంలో తెలిపారు. డి వై ఎస్ ఓ మాట్లాడుతూ ఎండాకాలంలో బాలబాలికలు సమయాన్ని వృధా చేయకుండా క్రీడల్లో రాణించుటకు వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను ప్రభుత్వము ఏర్పాటు చేసిందని, బి.రూప జాతీయస్థాయి కోకో క్రీడాకారిణి అని ఆమె క్రీడల్లో మంచి శిక్షణ ఇస్తుందని, బాల బాలికలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు . ఏకలవ్య స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు బి.గోపాలము మాట్లాడుతూ... బాలబాలికలు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని, ఈ వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని బాలబాలికలు వినియోగించుకొని క్రీడల్లో మెరుగైన శిక్షణ పొంది రాష్ట్ర, జాతీయస్థాయి క్రీడల్లో రాణించి కర్ని గ్రామానికి కీర్తి ప్రతిష్ట పెంచాలని,వారం రోజుల్లో వందమంది బాలబాలికలకు నా వంతుగా క్రీడా దుస్తులను అందిస్తానని బి.గోపాలం తెలిపారు. కోచ్ పిఈటి బి.రూప మాట్లాడుతూ... ఖో ఖో వేసవి క్రీడా శిక్షణ శిబిరం ఈ నెల 30 వరకు కొనసాగుతుందని, ప్రతిరోజు ఉదయము 6 నుండి 8 గంటల వరకు సాయంత్రం 5 నుండి 7 గంటల వరకు కొనసాగుతుందని, బాలబాలికలు అధిక సంఖ్యలో పాల్గొని ఖో ఖో క్రీడల్లో శిక్షణ పొందాలని, అలాగే క్రీడా పాఠశాల కొరకు 4వ తరగతి, 5వ తరగతి బాల బాలికలకు క్రీడా పాఠశాలకు సంబంధించిన క్రీడాంశాలలో మెరుగైన శిక్షణ ఇచ్చి, క్రీడా పాఠశాలకు పంపుతామని, ఈ శిక్షణా శిబిరంలో మొదటి రోజు 60 మంది బాలబాలికలు పాల్గొన్నారని, మొదటిసారిగా కర్ని గ్రామానికి వేసేవి క్రీడా శిక్షణ శిబిరాన్ని ఇచ్చినందుకు ,జిల్లా డి వై ఎస్ ఓ, వెంకటేష్ శెట్టి కి, కోచ్ , పిఈటి బి.రూప కృతజ్ఞతలు తెలిపారు.

## హ్యాండ్ బాల్ పోటీలలో పియు సత్తా చాటాలి



**మహబూబ్నగర్ పియు మేజర్న్యూస్:** సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ ఆల్ ఇండియా పోటీలకు పాలమూరు యూని వర్సిటీ హ్యాండ్ బాల్ పురుషుల జట్టు బుధ వారం నాడు కేరళ కు బయలుదేరిందని పి యు పి డి డా వై శ్రీనివాసులు బుధవారం ఓ ప్రకటన తెలిపారు. హ్యాండ్ బాల్ పోటీలు నేటి నుండి ఆరవ తారీకు వరకు మహాత్మా గాంధీ యూనివర్సిటీ కేరళలో నిర్వహించే పోటీలో పాల్గొంటారు. క్రీడాకారులకు ట్రాక్ సూట్, టీం యూనిఫామ్స్ అందజేసి క్రీడాకారులు మంచి ప్రతిభ కనబరిచి విజయం సాధించి పి యు సత్తా చాటాలని పిడి డాక్టర్ వై శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పియు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ రాజకుమార్, కోచ్ ఎండి జియావుద్దీన్ ,మేనేజర్ జె. ప్రదీప్ కుమార్, మన్నెంలు క్రీడాకారులకు పలు సూచనలు ఇచ్చారు.

## ఉచిత సమ్మర్ కరాటే క్యాంప్



**మహబూబ్నాగర్ క్రీడలు మేజర్న్యూస్:** జపాన్ కరాటే అసోసియేషన్ ఇండియా ఫోటో ఖాన్ వారు మహబూబ్నగర్ జెడ్పిపి కార్యాలయం ఆవరణలో బుధవారం నుండి జూన్ 1వ తేదీ వరకు ఉచితంగా కరాటే ,జూడో ,యోగ నాంబాక్, జపాన్ ఆయుధ శిక్షణలో ఉచితంగా నేర్పిస్తామని నిర్వాహకులు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. బుధవారం శిక్షణ ప్రారంభోత్సవంలో ప్రేమ్ కుమార్ హెల్త్ గ్రూప్ సభ్యులైన డాక్టర్ ప్రేమ కుమార్, వాణి, రాంగోపాలా చారి, శేఖర్ మాస్టర్ల తో పాటు మొత్తం 250 మంది సభ్యులు పాల్గొన్నారు. కరాటే నేర్చుకోవడం ఆత్మ రక్షణకు ఉపయోగపడుతుందని అన్నారు. ఆరోగ్య రక్షణకు దోహదంచేస్తుంది. కరాటేకు వయసుతో సంబంధం లేకుండా పాల్గొనవచ్చు అన్నారు. ఈశిక్షణలో మహబూబ్నగర్ ఇన్స్ట్రక్టర్ అలియాబేగం, నేనావత్ శిరీష, విద్యార్థులు పాల్గొన్నారు. జూన్ 1 ముగింపు రోజు సర్టిఫికెట్లు అందజేస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలి అన్నారు.

## గ్రూప్ 1 సెంటర్‌ను పరిశీలన



**ఎర్రవల్లి మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా జూన్ 9వ తారీకు జరిగే గ్రూపు వన్ పరీక్షకు సంబంధించి ఎర్రవల్లి మండల కేంద్రంలో సాయుధ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలను. బుధవారం ఎమ్మార్వో ధరాన్ని ఎంఈఓ. రాజు పరిశీలించారు. గ్రూప్‌వన్‌సర్వీసెస్ కావడంతో పకడ్బందీ చర్యల్లో భాగంగా పాఠశాలలోని తరగతి గదులను మరియు విద్యుత్ సౌకర్యాన్ని సిసి కెమెరాలు వివరాలు అడిగి తెలుసుకున్నారు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాయాలని తెలిపారు వీరి వెంట పాఠశాల ఉపాధ్యాయులు ఆర్ ఐ ఉన్నారు

## జిల్లాలో 30, 30 (ఎ) పోలీసు యాక్ట్ అమలు : జిల్లా ఎస్పీ

**నారాయణపేటటౌన్ మేజర్న్యూస్:** జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని ఈ నెల మే 31 వరకు నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తం గా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్.పి. యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున దీని ప్రకారం పోలీసు అధికారులకు ముందస్తు అనుమతి లేకుండా జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిదులు, వివిధ సంఘాలు ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపినారు. అలాగే ప్రజల శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా అలాగే ప్రజా ధనానికి, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని, ఎలాంటి అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరీత కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు

# కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### - డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** కార్మికులు,కర్షకులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేసి, కార్మికులకు న్యాయం చేస్తానని నాగర్ కర్నూల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ హామీ ఇచ్చారు. మే డే సందర్భంగా వనపర్తిలోని రాజీవ్ చౌక్ లో భవన నిర్మాణం, ఆటో, హమాలీ, ఆటో డ్రైవర్స్, రైతు కూలీ తదితర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మే డే కార్యక్రమానికి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ముఖ్యఅతిథిగాహాజరై మాట్లాడారు. కాంగ్రెస్, బిజెపి లకు కార్మిక, కర్షక లోకం సమస్యలు పట్టవని విమర్శించారు. కార్మికుల కోసం ప్రత్యేక హెల్త్ క్యాంపులు నిర్వహించి, వారి ఆరోగ్యాన్ని కాపాడేలా కృషి చేసి, నిరంతరం పర్యవేక్షించే ఆరోగ్య వ్యవస్థను ఏర్పాటు చేసేలా కృషి చేస్తానన్నారు. తనను ఎంపీగా గెలిపిస్తే ప్రజల గొంతుగా ఉండి ప్రజా సమస్యలపై పార్లమెంటులో పోరాడుతానన్నారు.

***మోదీ గ్యారంటీలతో పేదలకు ఒరిగేది ఏమీ లేదు - మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి***

మోదీ గ్యారెంటీలు వేల కోట్ల ప్రజాధనాన్ని అదానీ, అంబానీ లకు కట్టబెట్టడానికి ఉపయోగపడుతుంది తప్పా, కార్మికులు, కర్షకులకు ఒరిగేది ఏమీ లేదని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. మోదీ పాలనలో పేదల బతుకులు ఛిద్రం అయ్యాయని అన్నారు. కార్మిక, కర్షక లోకానికి మోడీ చేసింది ఏమీ లేదని, బిజెపిని గెలిపిస్తే కార్మిక లోకం తీరని అన్యాయానికి గురవుతుందన్నారు. కేసీఆర్ హయంలో కార్మికుల పక్షపాతిగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. వ్యవసాయ రంగంలో దేశంలోనే తెలంగాణ మొదటి స్థానం ఉందన్నారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, ఎన్నికల ఇంచార్జ్ బైకని శ్రీనివాస్ యాదవ్, వనపర్తి జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, నాగర్ కర్నూల్ పార్లమెంట్ మీడియా ఇంచార్జి అభిలాష్ రావు, నాయకులు వాకిటి శ్రీధర్, లక్ష్మయ్య, విజయ్ కుమార్, నందిమల్ల అశోక్, ఉంగ్లం తిరుమల్, గంధం బాలపేరు, గంధం పరంజ్యోతి, మాణిక్యం, ధర్మా , మహేశ్వర రెడ్డి, కౌన్సిలర్ కంచె రవి, నాగన్న యాదవ్, బండారు కృష్ణ, గడ్డం మహేష్, సూర్యావంశం గిరి, జోహేబ్ హస్సెన్, చిట్యాల రాము, తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వంశీకృష్ణ సమక్షంలో హస్తం గూటికి భారీగా చేరికలు



**లింగాల, మేజర్ న్యూస్:** పార్లమెంట్ ఎన్నికలవేళ మండలంలో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. మాజీ ఎంపీపీ మంజుల,అంబటిపల్లి మాజీ సర్పంచ్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులుగా పనిచేసిన రవిశంకర్, కొత్త కుంటపల్లి మాజీ సర్పంచ్, సింగిల్ విండో డైరెక్టర్ బాలరాజు గౌడ్, మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సుధీర్ గౌడ్ కారు పార్టీకి రాజీనామా ప్రకటించి బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సమక్షంలో వారు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. అంబటిపల్లి, అప్పాయిపల్లి, కొత్తకుంటపల్లి, రాంపూర్, వల్లభాపూర్, మానాజీపేట గ్రామాల నుండి వారు తమ అనుచరులతో కలిసి భారీ ఎత్తున బిఆర్ఎస్ కారు దిగి కాంగ్రెస్ హస్తం పంచానా చేరడంతో మండలంలో తీవ్ర చర్చనీయాంశమైంది. మాజీ సింగిల్ విండో అధ్యక్షులు కొండల్ రావు, అప్పాయి పల్లి మాజీ సర్పంచ్ రవీందర్ నాయక్, జ్ఞానేశ్వర్ రెడ్డి ,సాయి రెడ్డి, జగదీశ్వర్ రావు, యాదయ్య, కిషన్ నాయక్, జైపాల్ రెడ్డి సమక్షంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ బిఆర్ఎస్ పార్టీని వీడిన వారిని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్ పార్టీకి నియోజకవర్గంలోనే కంచుకోటగా ఉన్న లింగాల మండలంలో గత అసెంబ్లీ ఎన్నికల్లో బీటలు వారుతో మెజార్టీ తగ్గగా బిఆర్ఎస్ ను మరింత బలహీన పరచడానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మాజీ సింగిల్ విండో అధ్యక్షులు రంగినేని శ్రీనివాసరావు పావులు కదుపుతున్నారు. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సూచనల మేరకు మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాసరావు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి గెలిపే ధ్యేయంగా రాబోయే స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్ట పరచడంలో భాగంగా మండలంలోని ముఖ్యమైన కాంగ్రెస్ నాయకులతో సంప్రదింపులు జరుపుతూ పార్టీలో చేరికలకు తలుపులు తెరిచారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు ముందు హైదరాబాదులో జరిగిన కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో జడ్పీటీసి నేజమ్మ బిఆర్ఎస్ పార్టీని వీడి రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో అదేవిధంగా లింగాల ఒకటో వార్డు ఎంపిటిసి వసుమతి మల్లేష్ దంపతులు ఎమ్మెల్యే వంశీకృష్ణ సమక్షంలో కాంగ్రెస్ పంచాన చేరారు.ఎమ్మెల్యే వంశీకృష్ణ సూచనల మేరకు మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాసరావు పర్యవేక్షణలో కాంగ్రెస్ పార్టీలో చేరికలకు తేరా లేపడంతో మండలంలో పార్లమెంట్ ఎన్నికల రాజకీయ వాతావరణం వేడెక్కింది. కాంగ్రెస్ పార్టీతో అంతర్గతంగా ఎవరెవరు టచ్ లో ఉన్నారో క్షేత్రస్థాయిలో తెలుసుకుంటూ, వారు పార్టీని వీడకుండా చూడడంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు నిమగ్నమయ్యారు. కొత్తగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న వారితో తమకు రాబోయే రోజుల్లో సమస్యలు తప్పవని, కాంగ్రెస్ పార్టీలో తమ ప్రాధాన్యత ఎక్కడ తగ్గుతుందోనని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గుసగుసలాడుకోవడం కోస మెరుపు.

# దామరగిద్ద మండల బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సన్నాహక సమావేశం



**దామరగిద్ద మేజర్న్యూస్:** నారాయణపేట నియోజకవర్గం దామరగిద్ద మండలం లోని కార్యకర్తల సన్నాహక సమావేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మహబూబ్ నగర్ పార్లమెంటు అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డి నారాయణపేట జిల్లా అధ్యక్షులు ఎస్ రాజేందర్ రెడ్డి మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి హాజరైయారు ఈ సందర్భంగా మాజీఎమెల్యే యస్.రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎక్కడైతే పోగొట్టుకున్నామో అక్కడే వెతుక్కోవాలి అనే వాస్తవాన్ని గ్రహించి యంపి ఎన్నికల్లో మన్నె శ్రీనివాస్ రెడ్డి గారిని భారీ మెజారిటీ తో గెలిపించుకోవాలన్నారు ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా భారీ మెజారిటీతో విజయం సాధించ బోతున్నామని ఆరు గ్యారంటీలు అమలు అవుతున్నాయా లేదా అనే విషయాన్ని ప్రతీ ఇంటికి వెళ్లి అడగాలి అమలు కాకపోతే భారాస కు ఓటు వేయాలని చూచించారు గతంలో మన ప్రభుత్వం అమలు చేసిన పథకాలను ప్రజల్లోకి పదే పదే తీసుకెళ్లాలన్నారు పార్టీ నుండి వెళ్ళే వాళ్ళను వెళ్ళనివ్వండి... ఎవ్వరూ అధైర్య పడొద్దు పాత నీరు పోతేనే కొత్త నీటికి విలువ వస్తుంది రాబోయే కాలంలో కేసీఆర్‌కే ప్రజలు పట్టం కడతారన్నారు కేసీఆర్‌కు పెదలంటే అవాజ్యమైన ప్రేమ 11రోజులు చాలెంజ్‌గా తీసుకుని పని చేస్తే మన్నె విజయం తథ్యం మాన్నారు ప్రజలు మనకు ఇచ్చిన ప్రతిపక్ష పాత్రను అత్యంత సమర్ధనీయంగా పని చేస్తామనారు ఇప్పటికైనా గతంలో జరిగిన తప్పులన్నిటిని నిజాయితీగా స్వీకరించి వాటిని పునరావృతం కాకుండా జాగ్రత్త పడుతూ ముందుకెళ్లాలి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన మన్నె శ్రీనివాస్ రెడ్డి గారిని కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని వారు కోరారు ఈ కార్యక్రమములో జిల్లా మరియు నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి షేక్షవాలీని బహిష్కరించిన జెడ్పి చైర్ పర్సన్ సరిత



**గద్వాల మేజర్ న్యూస్ :** గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం విఠలాపురం గ్రామ మాజీ ఎంపీటీసీ షేక్షావలి ఇటీవల ఒక మహిళను వేధించిన కేసులో ఉన్నందున మాజీ ఎంపీటీసీ షేక్షావల్లి ని కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరిస్తున్నట్లు జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత ఒక ప్రకటనలో తెలిపింది. మహిళలకు పెద్దపీట వేసిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఇలాంటి వారికి చోటు లేదని తెలిపారు.ఏ రాజకీయ పార్టీలో ఉన్న వ్యక్తులు ఇటువంటి కార్యకలాపాలకు పలు పడితే ఉపేక్షించేది లేదని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సరిత ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లత్తిపురం వెంకట్రామిరెడ్డి,మాజీ ఎంపిపి గోవింద్,అల్వాల రాజశేఖర్ రెడ్డి,నాగశంకర్ తదితరులు ఉన్నారు.

## బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షులుగా మాజీ సర్పంచ్ సుభాష్



**దామరగిద్ద మేజర్‌న్యూస్:** బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మాజీ శాసన సభ్యులు ఎస్ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం బి.ఆర్.ఎస్ పార్టీ దామరగిద్ద మండల అధ్యక్షుడుగా గడిమున్క కాన్‌పల్లి మాజీ సర్పంచ్ సుభాష్‌ను, మండల నాయకులు, ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాజీ ఎంపిపి వెంకటరెడ్డి వైస్ ఎంపిపి దామోదర్ రెడ్డి ఉల్లిగుండము కిషన్ రావు ఎంపిటిసి, బాసంత్ రెడ్డి, ఎంపీపీ నర్సప్ప, మాజీ సర్పంచ్ గుర్నాథ్ గౌడ్ పాల్గొన్నారు

## విద్యార్థిని సన్మానించిన చిన్నారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఇటీవల వెలువడిన పదవ తరగతి ఫలితాలలో చాణక్య హై స్కూల్ విద్యార్థి మణిచరణ్ 10/10 జీపీఏ సాధించడంతో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి శాలువాతో సన్మానించారు. చిన్నారెడ్డి మాట్లాడుతూ తరువాత చదివే కోర్స్ ల గురించి అడిగి తెలుసుకొని అవసరం ఉంటే తన వంతు సహకారం అందిస్తానని ఆయన అన్నారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో కదిరే రాములు, కిరణ్ కుమార్, కోట్ల రవి, నందిమల్ల యాదయ్య, దివాకర్, రోహిత్, బాబా, జానంపేట నాగరాజు, గడ్డం వినోద్, ఎల్లయ్య, అక్షయ్, రాము పాల్గొన్నారు.

## మండల టాపర్‌కు సన్మానం. 50 వేల సాయం



**కృష్ణ మేజర్‌న్యూస్:** మండల పరిది లోని గుడేబల్లూర్ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి కే.రేణుక ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 9.8 జిపిఏ సాధించి మండల టాపర్ గా నిలిచింది. ఈ సందర్భంగా బుధవారం మాజీ సర్పంచ్ జి. మహదేవమ్మ తనయుడు, ఉమ్మడి మండల మాజీ వైస్ ఎంపీపీ జి. ఆంజనేయులు పేదింటి బిడ్డ మండల టాపర్ గా నిలవడంతో సంతోషం వ్యక్తం చేసి విద్యార్థి రేణుకకు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఆమె తల్లిదండ్రులను అభినందించారు. ఆనంతరం విద్యార్థిపై చదువులకోసం 50 వేల రూపాయలను ఆర్థిక సాయం అందజేశారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థాయి ర్యాంకులు సాధించి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. ఎంపిటిసి వెంకటేష్, నారాయణ, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని యాప చెట్టు బోరింగ్ చిన్నమ్మ(60) అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ నాయకులు అందజేశారు మృతి చెందిన విషయాన్ని ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలా రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవతా దృక్పథంతో రూపాయలను పంపించగా కుటుంబానికి అందజేశారు. టౌన్ అధ్యక్షులు శివన్న ఉపాధ్యక్షుడు యూత్ అధ్యక్షుడు ఎండి బాల పేరు మాజీ ఎంపిటిసి మేస్త్రి బాలయ్య వార్డు సభ్యుడు కేతపల్లి వెంకటయ్య చంద్రశేఖర్ బ్యాదరీ శాంతయ్య మెకానిక్ శంకర్ మేస్త్రి శివ కొంకల కృష్ణయ్య ఉప్పరి యాదగిరి తెలుగు బాలయ్య శివాలు వెంకటేష్ మీనిగి రాములు వెంకటయ్య శ్రీరాములు కవేల రాములు మల్లేష్ వెంకట్ రాములు తిరుపతయ్య ఉన్నారు

## రాహుల్ గాంధీ సభని విజయవంతం చేయండి



**శ్రీరంగాపూర్ మేజర్‌న్యూస్:** ఈ నెల 5 న కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ ముఖ్యఅతిథిగా మరియు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ఎర్రవల్లి చౌరస్తా దగ్గరలో నిర్వహించబోయే కాంగ్రెస్ పార్టీ సభని ఏంఎల్ఏ తూడి మేఘా రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ నాయకులు భీరం రాజశేఖర్ రెడ్డి కోరారు. ఎర్రవల్లి సభలో రాహుల్ గాంధీ తో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏ ఐ సి సి, మరియు మంత్రులు, రాష్ట్ర నాయకులు పాల్గొననున్నారని ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త ,నాయకులు ఖచ్చితంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# అదనపు బ్యాలెట్ యూనిట్లు సిద్ధం

### - ప్రతి పోలింగ్ స్టేషన్ లో రెండేసి బ్యాలెట్ యూనిట్లు ఉంచాలి - జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంలో 19 మంది అభ్యర్థులు పోటీలో నిలిచినందున అదనపు బ్యాలెట్ యూనిట్లు సిద్ధం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. బుధవారం ఉదయం స్థానిక ఆర్డీఓ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న ఈ.వి.యం గోదాములో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో జరుగుచున్న ఈ వి.యం ల మొదటి స్థాయి తనిఖీ(ఎఫ్ ఎల్ సీ) కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంలో 19 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున ప్రతి పోలింగ్ స్టేషన్‌లో రెండేసి బ్యాలెట్ యూనిట్లు పెట్టవలసి ఉంటుందన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అదనంగా అవసరమైన బ్యాలెట్ యూనిట్లకు ఎఫ్.ఎల్‌సి చేసి సిద్ధం చేసుకోవడం జరుగుతుందన్నారు. ఎఫ్.ఎల్.సి సందర్భంగా ఎన్నికల నిబంధనల మేరకు పకడ్బందీగా నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, ఎంసీసీ నోడల్ అధికారి ఆర్డీవో పద్మావతి, సి. సెక్షన్ సుపరిండెంట్ రమేష్ రెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులు భాజపా ప్రతినిధి కుమార స్వామి, టీడీపీ ప్రతినిధి శంకర్, కాంగ్రెస్ ప్రతినిధి త్రినాథ్, సీపీఎం ప్రతినిధి పరమేశ్వర చారి, పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ బిజెపి పార్టీలు బీసీలకు చేసిందేమీ లేదు - ఓబిసి చైర్మన్ వంగ గిరి వర్ధన్ గౌడ్



**అచ్చంపేట, మేజర్‌న్యూస్:** వెనుకబడిన వర్గాల సంక్షేమానికి బీజేపీ, బీఆర్ఎస్ చేసిందేమీ లేదని, ఆ రెండు పార్టీలు బీసీలకు ద్రోహం చేశాయని, కాంగ్రెస్ ఓబీసీ జిల్లా చైర్మన్ వంగ గిరివర్ధన్‌గౌడ్ ఆరోపించారు. బుధవారం అచ్చంపేటలో విలేకరుల సమావేశం మాట్లాడుతూ. ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను తగ్గించడంతో బీసీ ప్రజాప్రతినిధులు ఎంతోమంది వారి రాజకీయ ప్రాతినిధ్యాన్ని కోల్పోతారన్నారు. రాహుల్ గాంధీ తెలంగాణలో, భారతదేశంలో కుల గణనను నిర్వహిస్తామని హామీ ఇచ్చారని, తెలంగాణలో అధికారం చేపట్టిన తర్వాత కుల గణన చేపడుతున్నారన్నారు. 4 కోట్లజనాభా బీసీలు ఎక్కువగా ఉన్న తెలంగాణలో బీసీలకు కుల గణన అత్యంత ప్రయోజనకరమన్నారు. బీసీల అభివృద్ధి బీజేపీ వ్యతిరేకిస్తోందన్నారు. కుల గణనను బీజేపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు. ఓబీసీలకు కేంద్ర మంత్రిత్వ శాఖ లేదన్నారు. ప్రత్యేక మంత్రిత్వ శాఖ డిమాండ్‌ను బీజేపీ ప్రభుత్వం నెరవేర్చలేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్ బీసీల కోసం ఏమీ చేయలేదన్నారు. అన్ని బీసీ కులాలకు బీసీ ఫెడరేషన్లు ఏర్పాటు చేయడంలో బీఆర్ఎస్ విఫలమైందన్నారు. రాహుల్‌గాంధీ ప్రధాని అయితే దేశ వ్యాప్తంగా కులగణన జరుగుతుందని, ఓబీసీలందరూ కాంగ్రెస్‌కు అండగా ఉండాలని పిలుపునిచ్చారు.

## సోమశిల, మధవస్వామి నగర్ గ్రామాలలో ప్రజలతో సమావేశమైన మంత్రి జూపల్లి



**పెంట్లవెల్లి మేజర్ న్యూస్:** మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత గ్రామాలలో పర్యటిస్తున్న రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటకశాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావుకి ఆయా గ్రామాల ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. బుధవారం కొల్లాపూర్ మండలం సోమశిల గ్రామంలో మరియు పెంట్లవెల్లి మండలం మాధవస్వామి నగర్ గ్రామాలలో మంత్రి ఆయా గ్రామాల ప్రజలతో సమావేశమయ్యారు. నాగర్‌కర్నూల్ ఎంపీగా మల్లురవిని గెలిపించి ప్రతిపక్షాలకు తగిన గుణపాఠం చెప్పాలని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అతి తక్కువ వ్యవధిలోనే ఆరు గ్యారంటీల అమలు చేసే దిశగా ప్రజా ప్రభుత్వం కసరత్తు చేస్తోందని వారు అన్నారు.తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ కి ఎన్నికల్లో మద్దతుగా నిలబడి తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ వారి రుణం తీర్చుకోవాల్సిన అవసరం ఉంది అని వారు అన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు గ్రామ నాయకులు ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## బిజెపితోనే దేశానికి బంగారు భవిష్యత్తు



**లింగాల, మేజర్ న్యూస్:** దేశబంగారు భవిష్యత్తు బిజెపి ప్రభుత్వంతోనే ముడిపడి ఉందని, బిజెపి జెండా పేదలకు అండని బిజెపి జిల్లా నాయకులు న్యాయవాది వెంకట్ శెట్టి, మండల ఇన్చార్జి జానకమ్మ అన్నారు. బుధవారం బిజెపి పార్లమెంట్ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ ను గెలిపించాలని కోరుతూ మండల పార్టీ అధ్యక్షులు యాదగిరి సలేశ్వరం ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు మండలంలోని అంబట్ పల్లి, రాయవరం, కోత్తకుంటపల్లి, అప్పాయిపల్లి గ్రామాలలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో మోడీ హవా నడుస్తూన్నదని దేశం మరింత అభివృద్ధి చెందాలంటే మరో మారు ప్రధాని మోడి కావాలని అన్నారు. ప్రధాని మోడి అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలే మరోసారి బీజేపీని గెలిపిస్తాయని అన్నారు. మోడీ ఆశీస్సులతో చిన్న వయసులోనే ఎంపీ సీటు తెచ్చుకున్న పోతుగంటి భరత్ ప్రసాద్ కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. మాజీ మంత్రి, ప్రస్తుత ఎంపీ 30 ఏళ్లుగా ప్రజల మధ్యన ఉండి సేవలు చేస్తున్న పోతుగంటి రాములు కుమారుడైన పోతుగంటి భరత్ ప్రసాద్ గెలిపించడం ద్వారా నల్లమల ప్రాంతం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భారతదేశానికి మోడీ కావాలి నాగర్ కర్నూల్ అభివృద్ధికి భరత్ ప్రసాద్ కావాలని అందుకే కమలం పువ్వుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు విష్ణు చారి, నవీన్ ,శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నీ గెలిపించుకుందాం

### - బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గువ్వల బాలరాజు



**అచ్చంపేట అర్బన్ మేజర్‌న్యూస్:** పార్లమెంట్ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ ఎంపీగా పోటీచేస్తున్న విద్యావంతుడు, గురుకులాల మాజి కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నీ గెలిపించుకుందామని బీఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు అచ్చంపేట మాజీ శాసనసభ్యులు డాక్టర్ గువ్వల బాలరాజు పిలుపునిచ్చారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారికి మద్దతుగా బుధవారం అచ్చంపేట పట్టణంలోని 8, 18వ వార్డులలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, శ్రేణులు, అభిమానులతో కలిసి ప్రచారం నిర్వహించారు గతంలో గురుకులాల కార్యదర్శిగా ఉన్న సమయంలో విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దిన ఘనత వారిదని, ఎంపీగా గెలిపిస్తే నాగర్ కర్నూల్ ప్రాంతానికి మరిన్ని సేవలు చేస్తారని పేర్కొన్నారు. మే 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలని కోరారు కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు రమేష్ రావు, అంతటి శివ, నాయకులు శంకర్ మాదిగ, బొల్లె నాగరాజు, స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు

## పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పలువురు నాయకులు బీజేపీ పార్టీలో చేరిక

**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పలువురు బి,ఆర్,ఎస్, నాయకులు బుధవారం బిజెపి పార్టీలో చేరారు దన్నె శ్రీనివాసులు కోట్ల ప్రకాష్ తంగెల్ల గోపాల్ రెడ్డి ముద్దం రవి ఆగపు జగ్జీవన్, లక్ష్మీకాంత్ గౌడ్, గొర్ల సహదేవ, గొర్ల మన్యం, ప్రసాద్, ఎరుకలి ఆంజనేయులు, రవి శంకర్, మధు శేఖర్, లవన్న కోట్ల శివ కుమార్ మంగ శివ జ్ఞానేశ్వర్ బిరుదు బంగారయ్య, ఆగపు వంశీ కృష్ణ, పుట్టగాల్ల మల్లేష్, ఆగపు శివశంకర్, బిరుదు చంద్రయ్య, తదితరులు పార్టీలో జాయిన్ అయ్యారు. వీరికి నాగర్ కర్నూల్ ఎంపీ రాములు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి నాగర్ కర్నూల్ బీజేపీ అసెంబ్లీ ఇంచార్జ్ దిలీప్ ఆచారి, సీనియర్ నాయకులు బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన హమాలీ సంఘం సభ్యులు



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** వనపర్తి మార్కెట్ యార్డు హమాలి సంఘం సభ్యులు 80 మంది బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. హమాలీ సంఘం అధ్యక్షుడు శివకుమార్, ప్రధాన కార్యదర్శి చిన్న రాముడు, కోశాధికారి జి రాములు తో పాటు 80 మందికి ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... హమాలీ సంఘం సభ్యులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే హమాలీ సంఘం సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, నియోజకవర్గ అసెంబ్లీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంతోనే దేశం సుభిక్షం
## - ఎన్నికల ప్రచారంలో ఎం రాఘవేందర్ రెడ్డి



**మహమ్మదాబాద్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రం లో జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించి దేశంలో ఇందిరమ్మ రాజ్యంనీ తెచ్చుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు పై ఉందని మహమ్మదాబాద్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం రాఘవేందర్ రెడ్డి పేర్కొన్నారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మహమ్మదాబాద్ మండల పరిధిలోని గాదిర్యాల్తదితర గ్రామంలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఉపాధి హామీ కూలీలను కలిసి మాట్లాడడం జరిగింది. ఇందిరమ్మ రాజ్యంతోనే దేశం అభివృద్ధి. అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉంటారని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుమ్మడాల బాలరాజ్. కేశవులు. దేవనోల్ల అంజిలయ్య. జూలపల్లి రాములు. తిరుపతయ్య. కృష్ణయ్య. బుడ్డయ్య. రాములు. నర్సింలు. వెంకట రాములు. మల్కయ్య. బాల్రాజ్. అశోక్. ఆంజనేయులు. హనుమంతు. కృష్ణ. ఉపాధి హామీ కూలీలు యువకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీ లోకి చేరిక



**ఐజ మేజర్ న్యూస్ :** అయిజ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బి ఆర్ ఎస్ కార్యకర్తలు బి ఆర్. ఎస్ మాజీ ఎంపీపీ ప్రకాష్ గౌడ్ మరియు 200 మంది టిఆర్ఎస్ కార్యకర్తలు ఏ ఐ సి సి కార్యదర్శి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఎస్. ఏ. సంపత్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు వీరిని ఆయన కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐజ మండలం అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమవుతుందని అన్నారు. కార్యక్రమంలో ఐజ మండలం కాంగ్రెస్ నాయకులు దొడ్డప్ప జయన్న షేక్షావలాచారి శంకర్ గౌడ్ మధుబాబు మద్దిలేటి మైనర్ బాబు ఆర్ శ్రీధర్ మేక నాగిరెడ్డి గిత్తల దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో నాగవరం సింగిల్ విండో అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** కౌన్సిలర్ జయ సుధ మధు గౌడ్, స్థానిక నాయకుల ఆకాంక్ష మేరకు మండల ఎంపిపి కిచ్చారెడ్డి .ఆధ్వర్యంలో మండల పరిధిలోని నాగవరం సింగిల్ విండో అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి బుధవారం బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే నివాసం తిరుమల హిల్స్లో గల కార్యాలయం వద్ద చేపట్టిన చేరికల కార్యక్రమంలో పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు : దేవరకద్ర ఎమ్మెల్యే జీ మధుసూదన్ రెడ్డి



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలోని పుట్టపల్లి గ్రామానికి చెందిన టి రామ్ రెడ్డి, టీ తిరుపతి, డి వెంకటేష్, బి చంద్రశేఖర్, ఎస్ విజయ్ కుమార్ రెడ్డి, కే విజయభాస్కర్ రెడ్డి, బి వెంకటేష్ ,బి కొండన్న , వినయ్ కుమార్ రెడ్డి, అంజన్ కుమార్ సాయికుమార్ నవీన్, ఎస్ నవీన్ ఎండి చాంద్ భాషా, ఎండి బూడసాఫ్, పి బాలరాజ్, పి శ్రీకాంత్, రాజు ,శ్రీనివాస్ రెడ్డి, పి రాజు, జె శివ, డి మహేశ్వరి, మరియు ఇస్రంపల్లి గ్రామానికి చెందిన బోయ దాసు, కురువ కన్నె అంజమ్మ, రసూల్ మియా, (బొబ్బిలి పులి), గోవర్ధన్ గౌడ్, కురువ కురుమూర్తి, వాకిటి చిన్నన్న, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, కౌకుంట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కిషన్ రావు, మాజీ జెడ్పిటిసి లక్ష్మీకాంత్ రెడ్డి,నరేష్, ప్రభు రవీందర్ రెడ్డి, జయన్న, ఆంజనేయులు, బాబు రెడ్డి, కొండన్న,ఇస్రాంపల్లి సలాం పాష, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన గట్ల కానాపురం గ్రామస్తులు



**పెద్దమందడి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని గట్ల కానాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పద్మా విద్యాధర్, బ్యాంకు కృష్ణయ్య తో పాటు మరో 40 మంది బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.గ్రామ ఎంపీటీసీ దామోదర్, మాజీ సర్పంచ్ వెంకటేష్ ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నివాసం తిరుమల హిల్స్‌లో ఏర్పాటు చేసిన చేరికల కార్యక్రమంలో పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ పార్టీలో నానా ఇబ్బందులు ఎదుర్కొని నేడు కాంగ్రెస్ పార్టీలో చేరిన మీరంతా పార్టీ బలుపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాములు, మహేష్, శేఖర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, పాల్గొన్నారు.

## చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు బీఎస్పీతోనే సాధ్యం



**వడ్డేపల్లి మేజర్‌న్యూస్:** చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లను కల్పించే ఏకైక రాజకీయా పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ అని ఆ పార్టీ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు అన్నారు. బుధవారం ఆయన వడ్డేపల్లి మండల పరిధిలోని కోవెలదిన్నే, జిల్లేడు దిన్నే, రామాపురంలలో గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీ కేంద్రంలో అధికారం చేపడితే చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లను అమలు చేస్తుందన్నారు. ఎవరి జనాభా ఎంతో వారి వాటా అంతా అనే నినాదం ప్రకారం రిజర్వేషన్లు ఉంటాయన్నారు. కేంద్రంలోని భారతీయ జనతా పార్టీకి రాష్ట్రంలోని కాంగ్రెస్ కు బీఆర్ఎస్ వత్తాసు పలుకుతుందన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామా ప్రజలు పాల్గొన్నారు

## కాంగ్రెస్‌లో చేరిన బి.ఆర్.ఎస్ నాయకులు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రం లోని సివిఆర్ భవన్ లో బుధవారం శాసనసభ్యురాలు డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి, అద్యక్షులు శివకుమార్ రెడ్డి సమక్షంలో దామర్ గిద్ద మండలం , ఉలిగుండం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కిష్టారెడ్డి, అశోక్ రెడ్డి మాజీ ఉప సర్పంచ్ దేవేందర్, శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో వారిని కండువాలు కప్పి ఆహ్వానించడం జరిగింది.

## పెండింగ్ కేసులపై దృష్టి సారించండి
## - జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి

**వనపర్తి క్రైమ్, మేజర్‌న్యూస్:** రెండేళ్లకు సంబంధించిన కేసుల గురించి పరిశోధన పూర్తిచేసి చార్ సీటు దాఖలు చేయాలని, పకడ్బందీగా దర్యాప్తు చేపట్టాలని జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి ఆదేశించారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లాకు సంబంధించిన వనపర్తి టౌన్, వనపర్తి రూరల్, రేవల్లి, వీపనగండ్ల పోలీస్ స్టేషన్లకు సంబంధించిన ఎస్ఐ లతో పెండింగ్ కేసులపై సమీక్ష నిర్వహించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.... కోర్టు అధికారులతో సమన్వయంతో వ్యవహరిస్తూ కేసులో పురోగతిని పర్యవేక్షించాలన్నారు. చోరీ కేసులలో అన్ని కోణాలలో ప్రణాళిక ప్రకారం దర్యాప్తు చేపట్టాలని అన్నారు. సీసీ కెమెరాలను నిత్యం పర్యవేక్షించాలని, పాత నేరస్తులపై, అనుమానితులపై నిఘా కొనసాగించాలని, రాత్రి వేళల్లో లాడ్జీలను చెక్ చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో వనపర్తి టౌన్ ఎస్ఐ జయన్న, వనపర్తి రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి, రేవల్లి ఎస్సై తిరుపతి రెడ్డి, వీపనగండ్ల ఎస్సై నందికర్ పాల్గొన్నారు .

## సమస్యాత్మక గ్రామాలలో పోలీస్ కవాతు
## యస్.ఐ, భాగ్యలక్ష్మి రెడ్డి



**మక్తల్, మేజర్‌న్యూస్:** జిల్లా యస్.పి యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు పార్లమెంట్ ఎన్నికల లోఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణం లో ఎన్నికలు నిర్వహించడానికి ప్రజలకు భద్రత పై భరోసా కల్పించడానికి సమస్యాత్మక గ్రామాలలో పోలీస్ కవాతు నిర్వహించడం జరుగుతుందని యస్.ఐ భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు. మక్తల్ లోని సమస్యాత్మక గ్రామాలైన ముష్టిపల్లి, సత్యారం గ్రామాలలో యస్.ఐ భాగ్యలక్ష్మి రెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు, పోలీసులు ఈరోజు సాయంత్రం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. పోలీసులు, ఐ.టి. బి.పి కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు తదితరులు పాల్గొన్నారు.

## జడ్.పి.హెచ్.ఎస్ రేవల్లి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**రేవల్లి మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. అంతకన్నా ముందు సరస్వతి మాత విగ్రహానికి పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం 2003, 2004 బ్యాచ్ విద్యార్థులు 20 సంవత్సరాల తర్వాత ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారి యొక్క పాత జ్ఞాపకాలను సంతోషాలను ఉపాధ్యాయులు విద్యార్థులు అనుభవాలను గుర్తు చేసుకున్నారు.ఆనాటి మధుర స్మృతులు తిరిగి రావని,అందరూ కలసి ఎంతో సంతోషంగా కార్యక్రమం జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్, నరేంద్ర చారి, రాంజీ నాయక్ నూర్జహాన్, నరేంద్ర మణి 2003, 2004 బ్యాచ్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు పశుగ్రాసం దగ్ధం



**గండీడ్ మేజర్ న్యూస్:** ప్రమాదవశాత్తు పశు గ్రాసం, పశువుల పాక, పైపులు దగ్ధమ య్యాయి. గండీడ్ మండలం బల్సురుగొండ గ్రామానికి చెందిన రైతులు బసిరెడ్డిపల్లి అంజలయ్య, బసిరెడ్డిపల్లి మల్లయ్య చెందిన గడ్డివాములు,శువుల పాక, పైపులు ప్రమాదవశాత్తు మంటలు అంటుకోవడంతో రైతులు ఆర్పేందుకు ప్రయత్నించిన చివరకు పూర్తిగా కాలిపోయి.2 లక్షల వరకు నష్టం వాటిల్లిందని ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి ఆర్థిక సహాయం అందించాలని రైతులు కోరారు.

# ఘనంగా మే డే


















**పానగల్, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం 138వ ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని సిఐటియు జిల్లా నాయకులు రాజు గౌడ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా అంబేద్కర్ విగ్రహ సమీపంలో కార్మికులతో కలిసి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సూర్యావంశం రాము కార్మిక జెండాను ఎగరవేశారు. ఈ సందర్బంగా ప్రజాసంఘాల జిల్లా నాయకులు దేవెందర్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సూర్యావంశం రాములు మాట్లాడారు. అంతకుముందు మండల పరిధిలోని బుసిరెడ్డిపల్లి గ్రామంలో సీఐటియు ఆధ్వర్యంలో మే డే ఘనంగా నిర్వహించి జెండావిష్కరణ చేశారు, ఈ కార్యక్రమంలో శాఖాపూర్ ఎంపీటీసీ సుబ్బయ్య , సిఐటియు నాయకులు శేషయ్య. ధర్మయ్య. యాదగిరి సుగ్రీవుడు, ఎల్ల స్వామి రాజు, శివరాజు, చందు, అర్జునయ్య, చంద్రశేఖర్. రంగస్వామి వెంకటయ్య. మహేశ్వరి ,విజయ, సుమతి అలివేల. మాధవి, భాగ్యమ్మ కృష్ణమ్మ, దేవమ్మ రాములమ్మ, శాంతమ్మ, మండలంలోని వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.

***సామాజిక భద్రత కార్మికుల హక్కు***

***సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి రాం చందర్***

***ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివుడు***

**కౌకుంట్ల మేజర్ న్యూస్:** సామాజిక భద్రతా కార్మికుల హక్కు అని సిపిఎంఎల్ మార్ట్ లైన్ రామచందర్, సాంబశివుడు అన్నారు. కౌకుంట్ల మండలంలోని కౌకుంట్ల, వెంకంపల్లి, వెంకటగిరి,లో బుధవారం బస్టాండ్ ఆవరణలో ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే సందర్భంగా ప్రగతి భవన నిర్మాణ కార్మిక సంఘం మరియు హమాలీల ఆధ్వర్యంలో ఈ యొక్క కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అసంఘటిత రంగ కార్మికుల సామాజిక భద్రత చట్టబద్ధం చేయడానికి 20 రాష్ట్రాలలో ప్రచార చైతన్య కార్యక్రమాల ద్వారా కార్మికుల అభిప్రాయ సేకరణ వాల్ ఫోటో క్యాంపెయన్ చేపట్టడం జరిగినది. ర రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కార్మికులు చాలీ చాలని కూలీలతో వేతనాలతో కష్టాలతో జీవనాన్ని సాగిస్తున్నారని ప్రజాపంతా జిల్లా కార్యదర్శి, రామచందర్, ఐఎఫ్టియు ప్రధాన కార్యదర్శి సాంబశివుడు అన్నారు. అదేవిధంగా ప్రపంచ కార్మిక దినోత్సవ సందర్భంగా కౌకుంట్ల మండలంలో ప్రగతి భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు నీలి దేవేందర్, జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నరసింహులు, కోశాధికారి కుమ్మరి నర్సింలు, ఉపాధ్యక్షులు యాలమే బాలయ్య, సహాయ కార్యదర్శి సుంత్ర మౌని బుచ్చన్న, హుస్సేన్, వెంకటేష్, రాజు, ఉషన్న, గ్రామపంచాయతీ కార్మికులు, హమాలీలు, ఆటో వర్కర్స్, తదితరులు పాల్గొన్నారు.

**అచ్చంపేట మేజర్‌న్యూస్:** ప్రపంచ కార్మికులారా ఏకంకండి మతోన్మాద విచ్ఛిన్నకర శక్తులను ఓడించడమే లక్ష్యంగా మేడే స్ఫూర్తితో ఉద్యమాలను కొనసాగించాలని, సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు దేశనాయక్ పిలుపునిచ్చారు. మే డే సందర్భంగా సిపిఎం పార్టీ సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం మేడే ఉత్సవాలను నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలంలోని సింగారం గ్రామము, నడింపల్లి గ్రామము, అచ్చంపేట పట్టణంలో, ఆరు సెంటర్లలో మేడే జెండా ఆవిష్కరించారు. మేడే కార్యక్రమాలు నిర్వహించేందుకు అధ్యక్షులుగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మల్లేష్ వ్యవహరించారు. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్ దేశ నాయక్, ఎస్ డబ్ల్యూ ఎఫ్ నాయకులు ఎస్ వెంకటయ్య, బి రాములు ,జి పర్వతాలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సురక్ష హాస్పిటల్ డాక్టర్ చైతన్య, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు పాతుకుల శ్రీశైలం, ఎస్ డబ్ల్యూ ఎఫ్ నాయకులు బి రాములు. శ్రీను, ఎలక్ట్రిసిటీ యూనియన్ నాయకులు శ్రీనివాసులు, శ్రీను మార్కెట్ హామాలి సంఘం నాయకులు , మల్లయ్య, మంగ్య నాయక్, మున్సిపల్ కార్మికులు తిరుపతయ్య, సాయిలు, కృష్ణమ్మ, ఎల్లమ్మ, పాండు, కూరగాయల మార్కెట్ అమాలీలు పర్వతాలు రాజు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సైదులు ఐద్వా మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు నిర్మల, యుటిఎఫ్ నాయకులు కృష్ణ, లక్ష్మణ్ ,రాములు, నడింపల్లి గ్రామంలో సిపిఎం జిల్లా నాయకులు జి మల్లేష్, నిరంజన్, గౌరయ్య, సింగారం, గ్రామంలో చిన్న అంజన్నయ్య, బక్కయ్య, ప్రజా సంఘాలకు సంబంధించిన నాయకులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

**వంగూరు మేజర్ న్యూస్.** మండలంలో బుధవారం సిపిఎం సిఐటియు ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వంగూరు సర్వారెడ్డిపల్లి పోల్కంపల్లి గ్రామాలలో మేడే సందర్భంగా జెండావిష్కరణ చేశారు. అనంతరం సిఐటియు మండల కార్యదర్శి శివరాములు సిపి ఎం పార్టీ మండల కార్యదర్శి బాలస్వామి మేడే ఆవశ్యకత గురించి వివరించారు. కార్మికుల హక్కులను సాధించుకున్న రోజుగా మేడేను గుర్తించుకుంటారన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా వ్యవహరించకుండా చిరు ఉద్యోగులకు కనీస వేతనాలను అమలు చేయాలన్నారు. యూనియన్ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**చారకొండ మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని జూపల్లి గ్రామంలో సిపిఎం, సిఐటియుఆధ్వర్యంలో బుధవారం మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలుక శీను జెండా ఆవిష్కరణ చేశారు. సిఐటియు , సిపిఎం నాయకులు మాట్లాడుతూ ముఖ్యంగా మేడే కష్టజీవుల పండుగ అంతేకాదు ఎనిమిది గంటల పనిదినాలు సాధించుకున్న రోజు అందుకే కార్మికులందరూ మేడే పండుగను ఘనంగా జరుపుకుంటున్నారని అన్నారు . కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు దేవేందర్, మధు, జంగయ్య, రాంపురం శేఖర్, వెంకటయ్య ,కార్మికులు పరం జ్యోతి, రాందాసు, నిరంజన్ పాల్గొన్నారు.

**చారకొండ మేజర్ న్యూస్ :** ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే వేడుకలు బుధవారం మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ వద్ద తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. 1104 యూనియన్ నాయకులతో కలసి యూనియన్ జిల్లా అధ్యక్షులు రామచంద్రనాయక్ 1104 యూనియన్ నూతన జెండా ఎగరవేశారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, నిరంజన్ యాదవ్, విజయ్ భాస్కర్, తిరుపతయ్య, అశోక్ కుమార్, రఘునందన్, రాములయ్య, స్వామి, బాలస్వామి, జయశంకర్ ,బాలకృష్ణ, పాండు, నరసింహారెడ్డి, లక్ష్మణ్, దయాకర్, కళ్యాణ్, బలరాం నాయక్, పురుషోత్తం, మహేష్ ,రాజు, శ్రీను, శేఖర్ ,వెంకటయ్య ,అయుబ్ ఖాన్, ఖరమ్ చందు నాయక్, శ్రీశైలం రామేశ్వర్ ,బాలరాజు, రామ్మోహన్ గణేష్ కాటమయ్య తదితరులు పాల్గొన్నారు.

**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో కార్మికుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు కార్యక్రమానికి జడ్చర్ల యూనియన్ అధ్యక్షులు శ్రీనివాసులు పాల్గొని జెండా ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు కార్మికులు చెన్నకేశవులు నర్సింలు నిరంజన్ శ్రీకాంత్ శివ మధుసూదన్ రవి ఆంజనేయులు పాల్గొన్నారు

***మే డే స్ఫూర్తితో కార్మిక పోరాటాల్ని ఉధృతం చేయాలి.***

***సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూర్ ఆంజనేయులు***

**మాగనూరు మేజర్ న్యూస్ :** 138వ మే డే ఉత్సవాల సందర్భంగా మాగనూరు మండల కేంద్రంలోని సర్కిల్ దగ్గర సిఐటియు జెండాను ఆవిష్కరించి మేడే కార్యక్రమాన్ని నిర్వహించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూరు ఆంజనేయులు, సీనియర్ నాయకులు భరత్ కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమం లో గ్రామపంచాయతీ కార్మికులు కారోబార్ అశోక్ హరిజన్ హనుమంతు తిప్పమ్మ కాసిం, ఆశా వర్కర్స్ ,మధ్యాహ్న భోజన గంగమ్మ అనంతమ్మ ,భవన నిర్మాణ కార్మికులు కే మారెప్ప, దాసరి రాజు, బోయ రవి, పెద్దింటి రాజు సిఐటి నాయకులు %ం%.ఆంజనేయులు గొల్ల నరేష్ కే నరసింహ %ఎ%. నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

**పెంట్లవేల్లి మేజర్‌న్యూస్ :** పెంట్లవెల్లి మండలం జటప్రోలు గ్రామంలో నేడు వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సులిగిరి హనుమంతు మరియు వివిధ కార్మిక సంఘాల నాయకులు కార్మికులు గ్రామ ప్రజలు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు

**అమ్రాబాద్, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా పదర మండలం వంకేశ్వరం గ్రామంలో బుధవారం ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్ మోటమారి వెంకటేష్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్ మాట్లాడుతూ వేసవికాలంలో ఎండలు తీవ్రంగా ఉండటం దృష్టిలో పెట్టుకొని ఇక నుండి వేసవి కాలం పూర్తయ్యే వరకు ఉపాధి హామీ కూలీలకు గ్రామస్తుల సహకారంతో ప్రతిరోజు అంబలి పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నామని తెలిపారు. డిప్యూటీ సర్పంచ్ చంద్రమౌళి,పదర మండలం కాంగ్రెస్ ప్రధానా కార్యదర్శి డి. శ్రీనివాసులు వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనంద్ పాల్గొన్నారు.కాంగ్రెస్ సీనియర్ నాయకులకు ఉపాధి హామీ కూలీలు కృతజ్ఞతలు తెలిపారు.

**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల కేంద్రంతో పాటు చెన్నారం గ్రామంలో సోమవారం మే డే సందర్భంగా సిఐటియు కార్మిక సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు శ్రీనివాసులు జెండా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు శాంతయ్య గంగాపురి కార్మిక సంఘం ఉపాధ్యక్షులు గిరిబాబు రాజు శంకరయ్య బాలరాజు రాములు పర్వతాలు ఆంజనేయులు శేఖర్ కురుమయ్య మధు మల్లయ్య లింగం అంజి హమాలీ కార్మికులు గ్రామపంచాయతీ సిబ్బంది కార్మికులు తదితరులు పాల్గొన్నారు

***మేడే స్ఫూర్తితో పోరాటాలు ఉధృతం చేయాలి***

***సీఐటీయూ జిల్లా కో కన్వీనర్ గోవింద్ రాజ్***

**మక్తల్, మేజర్‌న్యూస్:** మక్తల్ మండల కేంద్రంలో జరిగిన మేడే 138వ ఉత్సవాల సందర్భంగా మున్సిపల్ కార్యాలయం ముందు సిఐటియూ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా కో కన్వీనర్ గోవింద్ రాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కర్రెం కృష్ణ,మున్సిపల్ యూనియన్ జిల్లా నాయకులు, మున్సిపల్ యూనియన్ మక్తల్ అధ్యక్షులు సయ్యద్ జాకీర్ హుస్సేన్, ఉపాధ్యక్షులు, గొల్లపల్లి కురుమయ్య ప్రధాన కార్యదర్శి, టి.మూర్తి, జి.వెంకటగిరి, అమర్, బస్సు రవి, షరీఫ్, ఆనంద్ కుమార్, ఆంజనేయులు, పి.రాజు, జి.హనుమంతు, కెబాలస్వామి, ఎం. బాలరాజు, రాఘవేందర్, శంకరమ్మ, మహేశ్వరమ్మ, జగ్గం రవి, సత్యం గౌడ్, మారెప్ప, పి.రామన్న తదితరులు పాల్గొన్నారు

**నవాబ్‌పేటమేజర్ న్యూస్ :** సామాజిక భద్రత కార్మికుల హక్కు అని తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ జిల్లా కార్యదర్శి మల్లెపాగ శ్రీనివాస్ అన్నారు.బుదవారం ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే సందర్భంగా తెలంగాణ వ్యవసాయ వృత్తి ధారుల యూనియన్ ఆధ్వర్యంలో నవాబుపేట మండల పరిధిలోని లోకిరేవ్ గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి హామీ కూలీలతో మేడే కార్యక్రమం నిర్వహించారు. ఈ క్రింది ప్రధాన ఐదు డిమాండ్లు పార్లమెంటు ఎన్నికల సందర్భంగా అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు కార్మికుల తరఫున టీవీవీయు ఆధ్వర్యంలో బుధవారం మే డే సందర్భంగా కార్మికుల చైతన్య కార్యక్రమం నిర్వహించారు,మేము కార్మికులమే మమ్ములను గుర్తించి నమోదు చేసుకోండి,గర్భవతులకు ప్రసూతి ప్రయోజనం కింద రూ 50,000/- ఇవ్వాలి, ఐదు ప్రధాన వైద్య ప్రయోజనాలతో మమ్మల్ని ఈఎస్ఐ కి లింకు చేయాలి,అన్ని రకాల పింఛన్లు నెలకు 5000/- ఇవ్వాలి, అంగవైకల్యం, మరణానికి నష్టపరిహారం కనీసం 5,00,000/- ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు కార్మికులు ఉన్నారు.

***పోరాటాలకు సిద్ధమవ్వాలి : సిఐటియు జిల్లా కార్యదర్శి వివి నరసింహ***

**ఐజ మేజర్‌న్యూస్:** బుధవారం ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా ఐజ బస్టాండ్ మరియు అమాలి సంఘము కార్యాలయము దగ్గర జెండా ఆవిష్కరణ రవి రెడ్డి, యుటిఎఫ్ నాయకులు వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో మే డే జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ సందర్భంగా మేడేను ఉద్దేశించి వివి నరసింహ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రవి రెడ్డి సిఐటియు మండల అధ్యక్షులు ఈశ్వర్ పెద్ద రాముడు తిరుమల్ నర్సింలు భీమన్న నాగరాజు ఏసేపు రాజు సవారి యుటిఎఫ్ నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి హనుమంత్ రెడ్డి సయ్యద్ సారు తదితరులు పాల్గొన్నారు

**ఎర్రవల్లి మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల్ జిల్లా ఎర్రవల్లి మండల కేంద్రంలో ఘనంగా మే డేని నిర్వహించారు కార్మిక దినోత్సవం పురస్కరించుకొని మండల ఎడ్వర్క్ హెడ్ క్వార్టర్ హమాలీ సంఘం సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ వెంకటస్వామి ఆధ్వర్యంలో ఎర్రవల్లి చౌరస్తాలో హమాలీ కార్మికుల యూనియన్తో కలిసి మే డే శుభాకాంక్షలు తెలిపి జెండా ఎగిరేయడం జరిగింది ఈ కార్యక్రమంలో హమాలీ కార్మికులు మేకల బీస్పల్లి తిరుపతి తిమ్మప్ప జగన్ గోవిందు రవి హుస్సేన్ యధన్న మార్కు రాజు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన వారు మరియు తదితర ఆటో యూనియన్ కార్మికులు పాల్గొన్నారు

## కార్మికులకు ఎల్లవేళలా అండగా కాంగ్రెస్ పార్టీ

### - ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** కార్మికులకు, కర్షకులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండదండగా ఉంటుందని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. మే డే సందర్భంగా ఎమ్మెల్యే కార్మికుల చెంతకు వెళ్లి మే డే సంబరాలను జరుపుకున్నారు. వనపర్తి పట్టణం బసవన్న గడ్డలో కార్మికులు ఏర్పాటు చేసుకున్న జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కార్మికులతో జెండా ఎగుర వేయించి కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వనపర్తి డిపో వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కార్మికులకు, కర్షకులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వనపర్తి మార్కెట్ హమాలి సంఘం నాయకులతో కలిసి మాట్లాడారు. ఎమ్మెల్యే వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండదండగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, నియోజకవర్గ అసెంబ్లీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అభ్యర్థుల ఖర్చు వివరాలను మొదటి విడత తనిఖీ

**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** లోక్ సభ ఎన్నికలను పురస్కరించుకొని మహబూబ్ నగర్,పార్లమెంట్ నియోజకవ ర్గం నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థుల ఖర్చుల వివరాలను మొదటి విడత తనిఖీ లో భాగంగా, పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు వరుణ్ రంగస్వామి, తనిఖీ చేసారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయ భవనంలోని, రూమ్ నెంబర్ 30లో అభ్యర్థుల ఖర్చుల వివరాల పై ఎన్నికల వ్యయ పరిశీలకులు, నోడల్ టీం, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల,సహాయ వ్యయ అధికారులతో అభ్యర్థుల వ్యయ ఏజెంట్లు, బ్యాంక్ అకౌంట్ పాస్ పుస్తకం, బ్యాంక్ స్టేట్మెంట్లు, ఎన్నికల వ్యయ చెల్లింపులు, ఓచర్లు, సంబంధిత ఏ, బి, సి వ్యయ రిజిస్టర్లను క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించారు.

## అవుట్ సోర్సింగ్ ఉద్యోగ నియామకాల భర్తీ వాయిదా

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఖాళీగా ఉన్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగ నియామకాల భర్తీ కొసం అర్హులైన అభ్యర్థుల నుండి డేటా ఎంట్రీ ఆపరేటర్ -11, ఆఫీసు సబార్డి నేట్ -09, ల్యాబ్ అటెండెంట్ -03, థియేటర్ అసిస్టెంట్ - 01 మొత్తం 24 పోస్టులకు సంభందించి దరఖాస్తులను స్వీకరించడం జరిగింది. దరఖాస్తు చేసుకున్న అర్హుల తొలి జాబితా వివరాల ప్రకారం డేటా ఎంట్రీ ఆపరేటర్-694, ఆఫీసు సబార్డినేట్ - 1533, ల్యాబ్ అటెండెంట్ -204, థియేటర్ అసిస్టెంట్ -04 దరఖాస్తులు స్వీకరించినట్లు సంభందించిన వివరాలు ఇదివరకే విడుదల చేయడం జరిగిందని జిల్లా సెలక్షన్ కమిటీ అధ్యక్షులు జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 2వ తేదీన నిర్వహించాల్సిన ఎంపిక ప్రక్రియ అనివార్య కారణాలవల్ల ఆలస్యం అవుతున్నందున, తుది జాబితా విడుదల, లాటరీ ప్రక్రియ నిర్వహించే తేదీని తదుపరి తెలియపరచడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో వివిధ పోస్టుల నిమిత్తం దరఖాస్తులు చేసుకున్న నిరుద్యోగులు ఇట్టి విషయాన్ని గమనించగలరని తెలిపారు.

## ప్రభుత్వాసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని బుధవారం ఉదయం డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలో రోగుల యోగక్షేమాలు తెలుసుకుంటూ వారిని పరామర్శించి ఆసుపత్రిలోని డాక్టర్స్ అందరూ అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్యం అందజేయాలని వారిని కోరార. ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్స్, ఆసుపత్రి సిబ్బంది సమయపాలన పాటించని యెడల వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, డాక్టర్స్, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పేద వైశ్యులను ఆదుకునేందుకే కార్పొరేషన్ ఏర్పాటు

### - రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత, మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి



**మక్తల్, మేజర్ న్యూస్:** పేద ఆర్యవైశ్యులను ఆదుకునేందుకే రేవంత్ రెడ్డి ప్రభుత్వం వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసిందని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత అన్నారు. బుధవారం మక్తల్ పట్టణంలోని ఏ.ఆర్.యం ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సన్మాన సభకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో కలిసి కల్వ సుజాత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వం వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి ఆర్యవైశ్యులను మోసం చేసిందన్నారు. ఆర్యవైశ్యులను ఆదుకునేందుకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఆర్యవైశ్యులు అండగా నిలబడాలన్నారు. మొత్తం 17 కార్పొరేషన్లకు గాను 16 కార్పొరేషన్లు పాతవి అని, ఇప్పుడు కొత్తగా 17 కార్పొరేషన్ గా ఆర్యవైశ్య కార్పొరేషన్ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అని ఆమె అన్నారు,చివరగా కల్వ సుజాత మాట్లాడుతూ బారాబర్... నాతో పాటు కాబోయే మంత్రి శ్రీహరితో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఒప్పించి పేద ఆర్యవైశ్యులకు నిధులు తీసుకువస్తామని తెలిపారు, అనంతరం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ తన రాజకీయ జీవితం ప్రారంభం నుంచి ఆర్యవైశ్యులు తోడుగా నిలిచారన్నారు. ఆర్యవైశ్యుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. ఆర్యవైశ్య సోదరి,సోదరులంతా కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి వంశీ చందర్ రెడ్డి గెలుపుకు కృషి చేయాలి అన్నారు,ఈ సందర్భంగా ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన కల్వసుజాతను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు. అనంతరం వివిధ మండలాల నుంచి వచ్చిన ఆర్యవైశ్య సోదరులు కల్వ సుజాతను సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ట సురేష్ కుమార్, పట్టణ అధ్యక్షులు బి భాస్కర్, పొర్ల వెంకటేష్, వట్టం రతన్ కుమార్ గుప్తా, అనిల్, హరికృష్ణ,సుజిత్, వెంకటేష్, నాగరాజ్, శ్రీనివాస్, కృష్ణమూర్తి,జిల్లా మహిళ విభాగం అధ్యక్షురాలు కొత్త మీరబాయ్, మహిళ సంఘము అధ్యక్షులు మనసాని సరళ, సుజాత, శిరీష, ప్రసన్న,త్రివేణి, పద్మ, సృజన, సుష్మ ఉషారాణి, ఆత్మకూర్, నర్వ, కల్వల్, జక్లర్, మాగనూర్, మరికల్, వడ్వాట్, గుడెబల్లూరు, కృష్ణ సంఘాల ఆర్యవైశ్యులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మల్లు రవిని గెలిపించుకుందాం... వనపర్తిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుందాం

### - ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి





**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి ని గెలిపించుకుని , వనపర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపించుకుందామని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పని చేయాలని, డాక్టర్ మల్లు రవి ని గెలిపించుకుంటే రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అవుతాడని ఆయన తెలిపారు. జిల్లా కేంద్రంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో 21 వ వార్డు హరిజనవాడ, కందకం, టౌన్ చర్చి, 17వ వార్డు మీదుగా బుధవారం ఆరవ రోజు మార్నింగ్ వాక్‌లో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి కాంగ్రెస్ పార్టీ ఐదు గ్యారంటీల కరపత్రాలు పంచుతూ ఎమ్మెల్యే ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ బిజెపి, టిఆర్ఎస్ పార్టీ నాయకులను నమ్మవద్దని అన్నారు. ప్రజలకు కొత్త రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్లు, అండర్ డ్రైనేజీ ,ఎలక్ట్రిక్ స్తంభాలు కావాలని అడుగుతున్నారని, ఈ ఎంపీ ఎన్నికలు అయిపోయిన వెంటనే ప్రజలకు కావాల్సిన అవసరాలు నెరవేరుస్తామన్నారు. ఈ మార్నింగ్‌వాక్‌లో పాల్గొన్న నాయకుడు పిసిసి సభ్యులు శంకర్ ప్రసాద్, వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయచందర్, వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య ,మున్సిపల్ కౌన్సిలర్స్ చీర్ల సత్యం, విభూతి నారాయణ, సుమిత్ర యాదగిరి, జంపన్న, వశ్య నాయక్, నక్క రాములు, బ్రహ్మచారి, సత్యమ్మ, భువనేశ్వరి శ్యామ్, చంద్రకళ కృష్ణ, మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, డాక్టర్ పగిడాల శ్రీనివాస్, గోపాలకృష్ణ నాయుడు, రాముడు యాదవ్, చుక్కరాజు, పాణిగంటి రంజిత్, డాక్టర్ లతీఫ్, పిడి జయానంద్, రాజ సింహారెడ్డి, అయుప్ ఖాన్, ఇమ్రాన్, సురేష్, సమీర్, టిఎంఆర్ శ్రీకాంత్ అండ్ టీం, ఆర్ బి రవి సాగర్, ముఖిద్, కురటి నరేష్, గంధం రాజు, పాతకోట రాజు, రఘు యాదవ్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళ, మత్స్యకార, సోషల్ మీడియా, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ, సేవాదళ్, అన్ని వార్డుల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## వయెవృద్ధులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

### - జిల్లా వైద్యఆరోగ్యశాఖ ఆధికారి డా జయచంద్ర మోహన్



**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** వయెవృద్ధులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, సమయపాలన పాటించి, పేషంటలకు మంచి ఆరోగ్య అలవాట్లు గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ ఆధికారి డా జయచంద్ర మోహన్ సూచించారు. ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో గల జిల్లా పాలియేటివ్ కేంద్రంను జిల్లా వైద్యఆరోగ్యశాఖ ఆధికారి డా.జయ చంద్ర మోహన్ సందర్శించి వైద్యసేవల గురించి అడిగి తెలుసుకున్నారు. సెంటర్లలో ఉన్న సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ప్రత్యేకంగా క్యాన్సర్ బారిన పడిన వ్యాధిగ్రస్తులకు మనోధైర్యం నింపుతు వైద్యసేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాలియేటివ్ కేర్ డాక్టర్ దీపిక, ఫీజియెథెరపి డాక్టర్లు మారుతి, స్వప్న, కో ఆర్డినేటర్ మహేశ్వర చారి, సిబ్బంది పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక

సూర్య

లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్, అచ్చంపేట, టౌన్, రూరల్, చారగొండ, బల్మూర్, అమ్రాబాద్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, పదర, ఉప్పునుంతల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

9059897456,
9440126456